

చంద్రబాబు, లోకేష్ నేతృత్వంలో కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోంది. ఆర్థిక ఇబ్బందుల మధ్యలోనే హామీలను నెరవేర్చుతూ, పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రాష్ట్రాన్ని వేగంగా అభివృద్ధిపథంలో నడిపిస్తోంది.

ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్సీ



శనివారం 23.08.2025

INK OF TRUTH

# జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

సంపుటి - 33 సంచిక -131 www.journalistfile.com పేజీలు 8 వెల : రూ.5.00


# యువత భవితకు భరోసా

**దేశానికే రోల్ మోడల్‌గా నైపుణ్యం పోర్టల్ అభివృద్ధి!**

**ఏడాదికి 50వేల మంది యువతకు నైపుణ్య శిక్షణకు అవకాశం!**

**పీఎం ఇంటర్నషిప్ స్కీమ్‌తో నైపుణ్యం పోర్టల్ అనుసంధానం**

**నైపుణ్యాభివృద్ధి శాఖపై మంత్రి నారా లోకేష్ సమీక్ష**

2 లో





## ఇకపై ప్రతిఏటా డీఎస్సీ !

గత 14నెలల్లో సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం

ఫలితాలు రాబట్టే బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులదే!

దాతల సహకారంతో ప్రభుత్వ పాఠశాలల్లో కీలక మౌలిక సదుపాయాలు

అమరావతిలో ఏడాదిలోగా సెంట్రల్ లైబ్రరీ నిర్మాణానికి చర్యలు

విద్యాశాఖ ఉన్నతాధికారులతో మంత్రి లోకేష్ సమీక్ష

వివరాలు 3లో...

# వరద ప్రవాహాలపై అప్రమత్తం

**కృష్ణా,గోదావరి నదుల్లో వరద ప్రవాహాలపై సీఎం సమీక్ష**

**ఎరువుల లభ్యత, సరఫరా, క్షేత్రస్థాయి పరిస్థితులను సమీక్షించిన సీఎం**

**కాకినాడ సమీపంలో గ్యాస్ లీక్ ఘటనపై ఆరా తీసిన ముఖ్యమంత్రి**

**ఢిల్లీ నుంచి సీఎస్, డీజీపీలతో టెలికాన్ఫరెన్స్ ద్వారా రివ్యూ చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** గోదావరి, కృష్ణా నదులకు ఎగువ నుంచి వస్తున్న భారీ ప్రవాహాలు, వరదల పరిస్థితిపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఢిల్లీ నుంచి సీఎస్ కె.విజయానంద్, డీజీపీ హరీష్ కుమార్ గుప్తాలతో పాటు ఇతర ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్స్ ద్వారా తాజా పరిస్థితులపై సీఎం ఆరా తీశారు. రెండు నదులకు వస్తున్న వరద ప్రవాహాలు, పలు ప్రాంతాల్లో నీట మునిగిన పంటలు, నివాస సముదాయాలకు సంబంధించి అధికారులు సీఎంకు వివరించారు. కృష్ణా నదికి ఎగువ నుంచి వస్తున్న ప్రవాహాలతో శ్రీశైలం నుంచి 5.20 లక్షలు, నాగార్జున సాగర్ నుంచి 4.32 లక్షలు, పులిచింత నుంచి 4.07 లక్షలు, ప్రకాశం బ్యారేజ్ నుంచి 4.53 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. గోదావరి నదిలోనూ భారీగానే వరద ప్రవాహాలు వస్తున్నాయని ప్రస్తుతం మిగతా 2లో...

## అమరావతిపై అక్కసెందుకు?



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** అమరావతి రాజధాని వరదల తాకిడికి మునిగి పోయిందని గత కొన్ని రోజులుగా వివిధ సామాజిక మాధ్యమాల్లో వైసీపీ చేస్తున్న ప్రచారాన్ని మంత్రి కందుల దుర్గేష్ శుక్రవారం ఒక ప్రకటనలో ఖండించారు. వరదలతో మునిగేది అమరావతి కాదు సార్వత్రిక ఎన్నికల్లో, ఇటీవల జరిగిన ఒంటిమిట్ట, పులివెందుల జడ్పీటీసీ ఉప ఎన్నికల్లో ప్రజా వ్యతిరేకతతో వైకాపా పార్టీ మునిగిందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఆది నుండి అమరావతి రాజధానిపై అక్కసుతో ఉన్న వైకాపా నేతలు గతేడాది బుడమేరు వరదల ఫోటోలను, వీడియోలను చూపించి అమరావతి మునిగిందని ప్రజల్లో అపోహలు సృష్టించారు. మిగతా 2లో...

## సిద్ధంగా పాసు పుస్తకాలు

**తప్పులకు ఆస్కారం లేకుండా కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు**

**రైతులకు ఇచ్చేముందు మరోసారి పూర్తిస్థాయి పరిశీలన**

**ఇప్పటికీ వెంటాడుతున్న గత ప్రభుత్వ పాపాలు**

**పంపిణీకి సిద్ధంగా 21 లక్షల కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలు**

**రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** గత ముఖ్యమంత్రి ఫోటోల పిచ్చితో తన బొమ్మను ముద్రించుకున్న పట్టాదారు పాస్ పుస్తకాల స్థానంలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలను ఎటువంటి తప్పులకు అస్కారం లేకుండా పకడ్బందీగా సమాచారాన్నంతా క్షుణ్ణంగా పరిశీలించి ప్రింట్ చేయిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ మరియు స్టాంపుల శాఖా మాత్యులు అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా పాస్ పుస్తకాలు ఇచ్చే బాధ్యత మా ప్రభుత్వానిదని, ఇంతవరకు తప్పులతో ఒక్క పాస్ పుస్తకం కూడా ఇవ్వలేదని అన్నారు. గత ప్రభుత్వ కాలంలో రీ సర్వే జరిగిన గ్రామాల్లోని రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు ఇస్తున్నామని, ఇందు కోసం 21 లక్షల పట్టాదారు పాస్ పుస్తకాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. మంచి ఉద్దేశ్యంతో



రైతులకు కొత్తగా పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని, అందుకు అందరూ సహకరించాలని కోరారు.

**కొత్త పట్టాదారు పాస్ పుస్తకాలపై అపోహలు :** కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో 50 శాతం పుస్తకాల్లో తప్పుల తడకలే ఉన్నాయంటూ ఒక పత్రికలో వచ్చిన వార్తలో వాస్తవం లేదన్నారు. మిగతా 2లో...

## దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రంలో హిందూ ధర్మం, ఆచారాలు, భగవంతుడిని రాజకీయ ఉచ్చులోకి లాగే ప్రతిపక్షం ఉండటం బాధాకరమని దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. శుక్రవారం టిడిపి కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మీడియాతో మాట్లాడిన ఆయన, వైసీపీ నేతలు దేవాలయాలపై చేస్తున్న విమర్శలు విషప్రచారం తప్ప మరేమీ కావని వ్యాఖ్యానించారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి దేవాలయాల పవిత్రతను కాపాడే చర్యలు తీసుకున్నారని తెలిపారు. తిరుమల వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో పాలన ప్రారంభించిన చంద్రబాబు అన్ని మతాలను మిగతా 2లో...

## అవసరం మేరకే యూరియా వాడండి

- **యూరియాను తక్షణ పంట అవసరాలకు మాత్రమే కొనుగోలు చేయండి**
- **వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు యూరియా వినియోగిస్తే కేసులు నమోదు చేయాలి**
- **ఆదేశాలిచ్చిన వ్యవసాయ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు**



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రములో ప్రస్తుత యూరియా లభ్యత క్షేత్ర స్థాయి పరిస్థితులపై రాష్ట్ర ప్రభుత్వ అత్యున్నత స్థాయి అధికారులతోలి వీడియో కాన్ఫరెన్స్ సమావేశం జరిపిన మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు పాల్గొన్న ప్రధాన కార్యదర్శి, డైరెక్టర్ జనరల్ పోలీస్ , ముఖ్య మంత్రి కార్యాలయం అదనపు సెక్రటరీ రాజమౌళి , డిజిపి విజిలెన్స్ , డిజిపి ఇంటెలిజెన్స్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవసాయం & సహకారం బుడితి రాజశేఖర్,వ్యవసాయ సంచాలకులు డిల్లీ రావు రాష్ట్రములోని అన్ని జిల్లాల కలెక్టర్లు,సంయుక్త కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు,జిల్లా సహకార అధికారులు ,జిల్లా మార్క్ ఫెడ్ అధికారులు పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో ఇప్పటివరకు యూరియాను రాష్ట్ర అవసరం కన్నా ఎక్కువ మొత్తంలో కేంద్రము సరఫరా చేస్తున్నా, క్షేత్ర స్థాయిలో అంతర్గత యాజమాన్యం సరిగా లేకపోవడం వల్ల యూరియా పంపిణీలో చాలా చోట్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని , ఈ విషయం మీడియా దృష్టిలో పడి , వారి పత్రికా కథనాల వల్ల ప్రభుత్వమునకు చెడ్డపేరు వస్తున్నదని తెలిపారు . పంపిణీ వ్యవస్థలో ఏర్పడిన సమస్యను సరిగా గుర్తించి సరిదిద్దుకోవడానికి తక్షణ చర్యలు తీసుకోవాలని, యూరియా సరఫరా, లభ్యత విషయంలో రైతులకు ఎటువంటి తప్పుడు సందేశం అందకుండా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించారు . రైతులు ముందస్తు అవసరాలకు ,రాబోయే రబీసీజన్ కు కూడా సరిపడే యూరియా ను ఇప్పటినుండే ముందస్తు కొనుగోళ్లు జరుపుకుంటూ నిల్వలను చేసుకోవద్దని కోరారు . 2లో...

## నాలుగు విడతల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ



- **ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ**
- **నమూనా స్మార్ట్ రేషన్ కార్డులు విడుదల**
- **నాదెండ్ల మనోహర్, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి**

వివరాలు 2లో...

# పింఛన్లపై ప్రతిపక్షం రాద్ధాంతం

- **అర్హులైన వారి పింఛన్ల తొలగింపు ప్రసక్తే లేదు**
- **పింఛన్ల విషయంలో ప్రతిపక్షాలు చేసే రాద్ధాంతంలో ఏమాత్రం పసలేదు, ఎవరూ నమ్మవద్దు**
- **సర్టిఫికేట్ల రీవెరిఫికేషన్ కు మళ్లీ అప్పీల్ చేసుకుంటే వెంటనే పున:పరిశీలిస్తాం, అర్హత ఉంటే పునరుద్ధరిస్తాం**
- **రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** అర్హులైన వారి పింఛన్లను తొలగించే ప్రసక్తే లేదని, ఈ విషయంలో ప్రధాన ప్రతిపక్ష పార్టీ చేస్తున్న రాద్ధాంతం, దుష్ప్రచారంలో ఏమాత్రం



పసలేదని, ఎవరూ నమ్మవద్దని రాష్ట్ర ఎమ్.ఎస్.ఎం.ఈ., సెర్ప్, ఎన్ఆర్ఐ ఎంపవర్మెంట్ శాఖ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కోరారు. రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమాన్ని కాంక్షిస్తూ సామాజిక భద్రతా పింఛన్లకు శ్రీకారం చుట్టింది, కాలాను గుణంగా పెంపుదల చేసింది తమ ప్రభుత్వమేనని, అటువంటప్పుడు ఆ పింఛన్లను తొలగించేందుకు ఎందుకు ప్రయత్నిస్తుందని ఆయన ప్రశ్నించారు. శుక్రవారం రాష్ట్ర సచివాలయం పబ్లిసిటీ సెల్లో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పింఛను పథకాన్ని తమ ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో ప్రతిష్టాత్మకంగా అమలు పరుస్తున్నదని, అందుకై బడ్జెట్ లో దాదాపు రూ.33 వేల కోట్లను కేటాయించడం జరిగిందన్నారు. గత ఏడాది జూలై 1 నుండి ప్రతి మాసం 65.18 లక్షల మందికి రూ.2,700 కోట్లను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. పింఛను పొందుతున్నవారిలో స్వర్గస్తులు అవుతున్న వారి స్థానంలో భార్యకు వితంతు పింఛనను వెంటనే మంజూరు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ విధంగా దాదాపు 1.10 లక్షల స్పౌస్ పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 63.71 లక్షల మందికి సామాజిక భద్రత పింఛన్లను పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. తమ ప్రభుత్వం ఎటువంటి పింఛన్లను తొలగించే ప్రయత్నం ఏమాత్రం చేయడం లేదని, మిగతా 2లో...

## ఆర్థిక చేయూతనివ్వండి

- **సాస్కి కింద అదనంగా రూ.5,000 కోట్లు కేటాయించండి**
- **ఢిల్లీ పర్యటనలో కేంద్ర ఆర్థికమంత్రిని కోరిన ముఖ్యమంత్రి చంద్రబాబు**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఢిల్లీ వెళ్లిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుక్రవారం కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్ర ప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి...ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.



# వరద ప్రవాహాలపై అప్రమత్తం



(మొదటి పేజీ తరువాయి)

ధవళేశ్వరం బ్యారేజ్ నుంచి 13,42,307 క్యూసెక్కుల నీరు దిగువకు విడుదల అవుతోందని సీఎంకు వివరించారు. గోదావరి వరదల కారణంగా పరివాహక ప్రాంతంలోని లంక గ్రామాలు, పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయని అధికారులు వివరించారు. ఈ ప్రాంతాల్లో ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడంతో పాటు అవసరమైన ఏర్పాట్లు చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు. అధికారం యంత్రాంగం సమస్య వచ్చిన తరువాత స్పందించటం కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముందుగానే సన్నద్ధతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. వరదలు, భారీ వర్షాలపై ఆయా ప్రాంతాల ప్రజల ఫోన్లకు నిరంతరం ఖచ్చితమైన సమాచారం ఇచ్చి...తప్పుడు ప్రచారాలకు తావు లేకుండా చూడాలని చెప్పారు.

**ఎరువుల కొరత లేకుండా చర్యలు :** రాష్ట్రంలో ఎరువులు, పురుగుమందుల లభ్యత, సరఫరా అంశంపైనా సీఎం సమీక్ష చేశారు. ఎరువుల కొరత అనే సమస్య లేకుండా అధికార యంత్రాంగం పనిచేయాలని సూచించారు. ఎరువుల కృత్రిమ కొరత సృష్టించినా, దారి మళ్లించినా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విజిలెన్స్ శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండి ఎరువులు దారి మళ్లకుండా, ధర పెరగకుండా చూడాలని సీఎం సూచించారు. ఎరువుల కొరత అనే సమస్య ఉన్నట్లు ఎక్కడ నుంచి సమాచారం వచ్చినా...రాష్ట్ర స్థాయి నుంచి క్షేత్రస్థాయి వరకు ఉన్నతాధికారులు స్వయంగా పరిశీలించి సమస్యలను పరిష్కరించాలని స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా తాళ్లరేవు మండలం ధరియాల తిప్ప సమీపంలో సముద్రంలో ఓఎన్జీసీ గ్యాస్ పైప్ లీక్ ఘటన పైనా సీఎం అధికారులతో మాట్లాడారు. రాత్రి 1.30 గంటకు గ్యాస్ లీక్ తో మంటలు భారీగా ఎగిసి పడ్డాయని గంటన్నర వ్యవధిలోనే గ్యాస్ సరఫరా నిలిపివేసి లీక్ ను అరికట్టారని అధికారులు తెలిపారు. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం, ఆస్తినష్టం జరగలేదని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. లీక్ అయిన పైప్ ను మొత్తం తనిఖీ చేసి సమీప గ్రామాల ప్రజలు ఆందోళనకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు.

# యువత భవితకు భరోసా



**ఉండవల్లి , (జర్నలిస్ట్ ఫైల్):** ఉద్యోగ, ఉపాధి కల్పన కోసం యువత, పరిశ్రమలను అనుసంధానించేలా కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకురానున్న నైపుణ్యం పోర్టల్ ను దేశానికే రోల్ మోడల్ గా నిలిచేలా తీర్చిదిద్దాలని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ అధికారులను ఆదేశించారు. ఉండవల్లి నివాసంలో నైపుణ్య విభాగం అధికారులతో మంత్రి నారా లోకేష్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నైపుణ్యం పోర్టల్ ను మెరుగ్గా తీర్చిదిద్దేందుకు చేపడుతున్న చర్యలను అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. సెప్టెంబర్ లో నైపుణ్యం పోర్టల్ ప్రారంభానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పీఎం ఇంటర్నషిప్ స్కీమ్ తో నైపుణ్యం పోర్టల్ ను అనుసంధానించాలని సూచించారు. నైపుణ్యం పోర్టల్ డెమోను ఈ సందర్భంగా మంత్రి పరిశీలించారు. దేశంలో ఎక్కడా ఇలాంటి పోర్టల్ ను అభివృద్ధి చేయలేదని, రాష్ట్రంలోని నైపుణ్య కేంద్రాలతో పాటు న్యాక్, సీడాప్ ను పోర్టల్ తో అనుసంధానించనున్నట్లు అధికారులు వివరించారు. ఏడాదికి 50వేల మంది యువతకు శిక్షణ ఇచ్చేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. ఇప్పటికే 36 రంగాలకు సంబంధించి 3వేలకు పైగా జాబ్ కేటగిరీలను పోర్టల్ లో ఎన్ రోల్ చేసినట్లు వివరించారు. పరిశ్రమ అవసరాలకు తగ్గట్లుగా యువతను సన్నద్ధం చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఇదే సమావేశంలో ఇంటర్ విద్యకు సంబంధించిన పలు అంశాల పై చర్చించారు. దృష్టి లోపం గల విద్యార్థులు ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో చేరేందుకు అనుమతి మంజూరు చేసారు. వారికి మరిన్ని సదుపాయాలు కల్పించాలని మంత్రి ఆదేశించారు. అక్షర ఆంధ్రలో భాగంగా 16 లక్షల మందిని గుర్తించామని అధికారులు మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. వారందరికీ వయోజన విద్యా శిక్షణ తక్షణమే ప్రారంభించాలని మంత్రి అన్నారు. ఈ సమావేశంలో నైపుణ్యాభివృద్ధి, శిక్షణ విభాగం కార్యదర్శి కోన శశిధర్, ఏపీ స్కిల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ ఎండీ, సీఈవో జి.గణేష్ కుమార్, ఏపీఎస్ఎస్ డీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కె.రఘు, ఏపీఎస్ఎస్ డీసీ అసోసియేట్ డైరెక్టర్ కుమార పురుషోత్తం, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ కృతికా శుక్లా తదితరులు పాల్గొన్నారు.

# సిద్ధంగా పాసు పుస్తకాలు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం కాలంలో హడావిడిగా చేసిన రీ సర్వే కారణంగా చాలా తప్పులు దొర్లాయని, వారిచ్చిన పట్టాదార్ పాస్ పుస్తకాల్లోనూ ఆ తప్పులు ఉన్నాయని చెప్పారు. అయితే వీటిని సరి చేసేందుకే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రీ సర్వే జరిగిన 6688 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించగా 2 లక్షల 79 వేల అర్జీలు వచ్చాయని, వాటన్నంటినీ వంద శాతం పరిష్కరించామని చెప్పారు. అంతే కాక ఆ తర్వాత 17,600 గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించామని, వాటిల్లో వచ్చిన లక్షా 85 వేల అర్జీలను వంద శాతం పరిష్కరించామని చెప్పారు. వీటి తర్వాత ఇంకా తమ భూముల వివరాలకు సంబంధించి, పట్టాదారు పాస్ పుస్తకాల్లో మార్పులకు సంబంధించి ఎవరైనా భూ యజమానులు ప్రభుత్వానికి విన్నవించుకునేందుకు నాలుగు నెలల సమయాన్ని కూడా ఇచ్చినట్లు చెప్పారు. ఈ సమయంలో రైతులు, భూ యజమానుల నుండి వచ్చిన అర్జీలను పరిశీలించి రికార్డులను లైవ్ వెబ్ ల్యాండ్ లో సరి చేసినట్లు చెప్పారు. ఆ లైవ్ వెబ్ ల్యాండ్ లో ఉన్న డేటానే కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో ముద్రించినట్లు చెప్పారు. ముద్రణ అయిన తర్వాత కూడా మరలా జాయింట్ కలెక్టర్ కార్యాయలం స్థాయిలో కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల్లో వివరాలు లైవ్ వెబల్యాండ్ డేటా ప్రకారం ఉన్నాయో లేవో క్షుణ్ణంగా పరిశీలన చేయిస్తున్నట్లు చెప్పారు. ఈ పక్రియ తుది దశలో ఉందన్నారు.

**రైతులకు ఎటువంటి ఆందోళన వద్దు :** కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అసవరం లేదన్నారు. అన్ని వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి కొత్త పాస్ పుస్తకాలు ముద్రించి ఇస్తామన్నారు. పాస్ పుస్తకాలు ఇచ్చిన తర్వాత కూడా వాటిల్లో ఏవైనా మార్పులు కావాలని భూ యజమానులు కోరుకుంటే వాటిని నిబంధనల ప్రకారం పరిశీలించి ఉచితంగా చేసి పెడతామని, కొత్త పట్టాదారు పాస్ పుస్తకం కూడా ఉచితంగా అందిస్తామని చెప్పారు. జాయింట్ ఎల్పీఎమ్ ల సబ్ డివిజన్ కు సంబంధించి ఇప్పటికే లక్షకు పైగా అభ్యర్ధనలను ఎటువంటి ఫీజు తీసుకోకుండా పరిష్కరించినట్లు చెప్పారు. పట్టాదారు పాస్ పుస్తకంపై ఫోటో సక్రమంగా ఉందా లేదా అనే విషయాన్ని పంపిణీకి ముందుగానే గుర్తించి జాయింట్ కలెక్టర్లు కొత్త ఫోటోను ముద్రించి ఇస్తారని చెప్పారు. పేర్లు, జెండర్ తప్పులు ఉంటే వాటిని కూడా ముందుగానే సరి చేస్తున్నామని, పట్టాదారు పాస్ పుస్తకం అందిన తర్వాత రైతులు ప్రభుత్వానికి అభ్యర్దించినా వాటి మార్పులు ఉంటాయని చెప్పారు.

**రుణాలు పొందేందుకు రైతులకు ఎటువంటి ఆటంకం లేదు:** రైతులు రుణాలు పొందేందుకు పట్టాదారు పాస్ పుస్తకంతో పని లేదని మంత్రి సత్యప్రసాద్ తెలిపారు. ప్రతి బ్యాంకర్ కు లైవ్ వెబ్ ల్యాండ్ లోన్ చార్జ్ మాడ్యూల్ అందుబాటులో ఉంటుందని, దాని ద్వారా మాత్రమే రుణాలు ఇస్తారని, అందులో నిజమైన భూ యజమాని ఎవరో తెలిసి పోతుందని, రుణాలు పొందేందుకు పట్టాదారు పాస్ బుక్ లతో పని లేదని చెప్పారు. కౌలు రైతుల పేర్లు పట్టాదారు పాస్ పుస్తకాల్లో యజమానులుగా ప్రింట్ అయ్యానని అనడం అర్థం లేదని అన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలపై యజమాని పేరు 1బి(ఆర్వోర్) మాస్టర్ నుండి ప్రింట్ అవుతుందని, ఆర్వోరోలో కైలుదారుల పేర్లు ఉండవని, కాబట్టి వారి పేర్లు పట్టాదారు పాస్ పుస్తకాలపై ముద్రించే అవకాశమే లేదన్నారు. రైతుల శ్రేయస్సుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, వారికి ఎలాంటి ఇబ్బంది కలగనీయమని మంత్రి అనగాని సత్యప్రసాద్ చెప్పారు.

# దేవుడిని రాజకీయాల్లోకి లాగొద్దు



(మొదటి పేజీ తరువాయి)

గౌరవిస్తున్నారని గుర్తుచేశారు. కానీ ప్రతిపక్ష హోదా లేని వైసీపీ, హిందూ మతంపై విశ్వాసం లేని నాయకులు హిందువుల మనోభావాలను గాయపరుస్తూ దేవాలయాలపై అబద్ధాల వల నేస్తున్నారని ఆయన విమర్శించారు.

ఈ కూటమి ప్రభుత్వం హిందూ ఆలయాలపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, తొలి ఏడాదిలోనే ఎన్నడూ లేని స్థాయిలో ప్రక్షాళన కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి వివరించారు. హిందూ పరిరక్షణ బోర్డు ఏర్పాటు, అర్చకుల వేతనాల పెంపు, వేద విద్యార్థులకు భృతి, ఆలయ ఆగమ సంప్రదాయాల్లో అధికార జోక్యం లేకుండా ఉత్తర్వులు జారీ చేయడం వంటి పలు కార్యక్రమాలు చేపట్టామని చెప్పారు. వెనుకబడిన జిల్లాల్లో శిథిలమైన దేవాలయాలను పునర్నిర్మించేందుకు రూ.777 కోట్ల ప్రణాళిక సిద్ధం చేశామని, ఇప్పటికే 206 ఆలయాల్లో పనులు ప్రారంభమైనట్టు తెలిపారు.

అయినప్పటికీ వైసీపీ నాయకులు ద్వేషపూరిత ధోరణితో తిరుమలపై విషప్రచారం చేస్తున్నారని, జరగని విషయాలను జరిగినట్లు ప్రచారం చేసి ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నారని ఆయన విమర్శించారు. 40 ఏళ్ల రాజకీయ చరిత్రలో ఇంత దిగజారుడు ప్రతిపక్షాన్ని చూడలేదని ఆవేదన వ్యక్తం చేశారు.

జగన్మోహన్ రెడ్డి ప్రజల తీర్పుతో 11 సీట్లకు పరిమితమయ్యాడని, తన వైఫల్యాలను ఆలోచించకుండా ప్రజలపైనే నిందలు వేస్తున్నాడని మంత్రి అన్నారు. వైసీపీ పాలనలో లిక్కర్ స్కాం, భూదోపిడీ, టిటిడిలో దోపిడీలు జరిగాయని, అందుకే ప్రజలు వారిని తిరస్కరించారని స్పష్టం చేశారు.

చంద్రబాబు దీర్ఘదృష్టితో దేవదాయ శాఖను గాడిలో పెడుతుండగా, వైసీపీ మాత్రం దేవుడిని సైతం వదలకుండా రాజకీయాల కోసం వాడుకుందనే ఆరోపణలు చేశారు. కరుణాకర్ రెడ్డి వంటి నాస్తికులు ఇప్పుడు టిటిడి పవిత్రత గురించి మాట్లాడటం "దయ్యాలు వేదాలు చదివినట్లే" అని ఆయన వ్యాఖ్యానించారు.

ప్రజల మద్దతు, దేవుడి ఆశీస్సులతో ఈ దుర్మార్గాలను ఎదుర్కొంటామని, కూటమి ప్రభుత్వం తెచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో సుపరిపాలన అందిస్తుందని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి స్పష్టం చేశారు.

# పింఛన్లపై ప్రతిపక్షం రాద్ధాంతం

(మొదటి పేజీ తరువాయి)



అయితే గత ప్రభుత్వ హయంలో ప్రతి ఆరు మాసాలకు ఒక సారి సిక్స్ స్టెప్ వేలిడేషన్ ప్రక్రియ అంటూ దాదాపు 9.56 లక్షల పింఛన్లను రద్దు చేయడం జరిగిందన్నారు. ఆ విధంగా రద్దు చేసిన వాటిలో దాదాపు 1.03 లక్షల దివ్యాంగ పింఛన్లు మరియు 14,177 ఆరోగ్య పింఛన్లు ఉన్నట్లు మంత్రి తెలిపారు.

విభజన వల్ల రాష్ట్రం పలు ఆర్థిక సమస్యలను ఎదుర్కొంటున్నప్పటికీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాధారణ పింఛన్లను రూ.3 వేల నుండి 4 వేలకు, దివ్యాంగుల పింఛన్లు రూ.3 వేల నుండి 6 వేలకు, పూర్తిగా వికలాంగులైన వారి పింఛన్లను రూ.5 వేల నుండి రూ.15 వేలకు మరియు దీరకాలిక వ్యాధిగ్రస్తుల పింఛన్లు రూ.5 వేల నుండి 10 వేల వరకు పెంచడం జరిగిందన్నారు.

అయితే ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఈ పింఛను పథకం దుర్వినియోగం అవుతున్నదని, గత ప్రభుత్వ హయాంలో ఎన్నో బోగస్ పింఛన్లను మంజూరు చేయడం జరిగిందని, ప్రత్యేకించి ఆరోగ్య మరియు దివ్యాంగుల కేటగిరీలలో కొంత మంది అనర్హులు పింఛన్లు పొందుతున్నట్లు క్షేత్ర స్థాయి నుండి పలు ఫిర్యాదులు ప్రభుత్వానికి అందాయన్నారు. ప్రత్యేకించి డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ మరియు వై.ఎస్.ఆర్.కడప జిల్లాల కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో తనిఖీల తదుపరి తమ జిల్లాల్లో అనర్హులైన వారు ఆరోగ్య మరియు దివ్యాంగుల కేటగిరీల్లో పింఛన్లు పొందుతున్నట్లు గుర్తించిన విషయాన్ని ప్రభుత్వ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. గత పదిహేను ఏళ్ల నుండి దాదాపు 6.00 లక్షల దివ్యాంగ పింఛన్లను ఇవ్వడం జరుగుచుండగా, కేవలం గత ఐదేళ్లలోనే దాదాపు 2.07 లక్షల మందికి నూతనంగా దివ్యాంగుల పింఛన్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. అనర్హులకు బోగస్ సర్టిఫికేట్లు జారీచేసి పెద్ద ఎత్తున దివ్యాంగుల పింఛన్లను దుర్వినియోగం చేస్తున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయాన్ని త్రీవంగా పరిగణిస్తూ తమ ప్రభుత్వం సర్టిఫకేట్లను రీ-వెరిపై చేయాల్సినదిగా ఆదేశాలు జారీచేయడం జరిగిందన్నారు. గత తొమ్మిది మాసాల నుండి ఎంతో పారదర్శకంగా ప్రణాళికా బద్దంగా సర్టిఫికేట్ల వెరిఫికేషన్ జరుగుచున్నదని, రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన 125 కేంద్రాల్లో స్లాట్ లను కేటాయించి మరీ సదరం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. అనారోగ్యుల విషయంలో వైద్యులే వారి ఇంటికి వెళ్లి వెరిఫికేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ విధంగా దాదాపు 7.95 లక్షల మంది సర్టిఫికేట్లను రీ-వెరిపై చేయాల్సి ఉండగా, ఇప్పటి వరకూ 5.55 లక్షల మందికి సంబందించి రీ-వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయడం జరిగిందన్నారు.

ఈ వెరిఫికేషన్ లో దాదాపు 80 వేల మంది అనర్హులను గుర్తించడం జరిగిందని, అయితే వారి అర్హతను బట్టి మరో కేటగిరీలో అర్హులుగా గుర్తిస్తూ కన్వర్టు చేయడం జరుగుచున్నదన్నారు. ఈ విధంగా 20 వేల మందిని వృద్దాప్య పింఛన్ల కేటగిరీలోకి మార్చడం జరిగిందన్నారు. అదే విధంగా 2016 ముందు జారీ చేసిన తాత్కాలిక సర్టిఫికేట్ల విషయంలో కూడా ఎంతో ఉదారంగా వ్యవహరిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కేవలం 40 శాతం పైబడిన అంగవికలులకు కూడా దివ్యాంగ పింఛన్లను కొనసాగించడం జరుగుచున్నదన్నారు. ఈ రీ-వెరిఫికేషన్లలో అనర్హులుగా గుర్తించిన వారందరికీ నోటీసులను కూడా జారీచేయడం జరిగిందని, ఈ తనిఖీల్లో వారిని అర్హులుగా గుర్తిస్తే పింఛనును కొనసాగించడం జరుగుతుందన్నారు. సర్టిఫికేట్ల రీ-వెరిఫికేన్ విషయంలో ఎవరికన్నా అన్యాయం జరిగిందనుకుంటే వెంటనే సంబందిత అధికారులకు అప్పీలు చేసుకున్న వెంటనే వారి అర్హతలను మరో సారి పరిశీలించి అర్హత ఉంటే వెంటనే పింఛనను పునరుద్దరించడం జరుగుతుందని మంత్రి స్పష్టం చేశారు.

# నాలుగు విడతల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ



**విజయవాడ,(జర్నలిస్ట్ ఫైల్):** ప్రజలకు సంక్షేమంతోపాటు పారదర్శకంగా కొత్త సాంకేతికతతో ఆగస్టు 25 నుంచి ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కానూరులోని సివిల్ సప్లైస్ భవన్ లో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో శుక్రవారం వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సామాన్యుడిని ఆదుకునే విధంగా నిజాయితీతో పనిచేయాలని ఉప-ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తెలియజేస్తుంటారని, ఆవిధంగా పనిచేస్తున్నామన్నారు. ఇంటింటికీ ఉచితంగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేపట్టామన్నారు. నాలుగు దశల్లో 1 కోటీ 45 లక్షల స్మార్డ్ కార్డుల పంపిణీ ఆయా రేషన్ కార్డుల దుకాణాల వద్దనే గ్రామ, వార్డు సచివాలయాల సహకారంతో పంపిణీ చేస్తున్నామన్నారు.

6,71,000 కొత్త రేషన్ కార్డులు జారీ చేస్తున్నామని, 16,67,032 రేషన్ కార్డుల అప్లికేషన్స్ కి అప్రూవల్ ఇచ్చామని,కార్డుల జారీ నిరంతర ప్రక్రియని, ఆన్ లైన్ లో ధరఖాస్తుల ప్రక్రియ ఎప్పుడూ అందుబాటులో ఉంటుందన్నారు. రేషన్ పంపిణీ 93 శాతానికి పెరిగిందన్నారు. రేషన్ డెలివరీ లో సర్వీసు పెరిగిందన్నారు. స్మార్ట్ కార్డుల పంపిణీకి సంబంధించి సంబంధిత సిబ్బందికి శిక్షణ అందించామన్నారు. పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా అరికట్టేందుకు సాంకేతికతను ఉపయోగించి చర్యలు తీసుకుంటున్నామన్నారు. భారీ స్థాయిలో సాంకేతికతను ఉపయోగించి స్మార్ట్ కార్డులు పంపిణీ చేయడం దేశంలో బహుశా ఇదే మొదటిసారి అని అన్నారు. స్మార్ట్ కార్డుల్లో ప్రభుత్వ చిహ్నంతోపాటు కుటుంబ సభ్యుల వివరాలు, సేఫ్టీ కోసం క్యూఆర్ కోడ్, కస్టమర్ టోల్ ఫ్రీ నంబర్ కూడా ఉంటుందన్నారు. టోల్ఫ్రీ నంబర్ 1967కు ఎవరైనా ఎప్పుడైనా ఫోన్ చేయొచ్చన్నారు. 2 నెలలుగా స్మార్ట్ రేషన్ కార్డుల కసరత్తు చేశామన్నారు. చివరి మైలులో ఉన్న వ్యక్తికి కూడా సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామన్నారు. స్మార్ట్ కార్డులు రాష్ట్రం నుంచి జిల్లాకు అక్కడ నుంచి మండలాలకు, మండలాల నుంచి ఆయా రేషన్ షాపులకు బాక్స్ ల్లో భద్రంగా క్యూఆర్ కోడ్ తో చేరుస్తామన్నారు. దీనివల్ల ట్రేస్ బులిటీ సులువుగా ఉంటుందన్నారు. ఇప్పటికే ప్రతి నెలా దివ్యాంగులకు, 65 సంవత్సరాలు పైబడిన దాదాపు 16,73,000 మందికి రేషన్ ను డోర్ డెలివరీ చేస్తున్నామన్నారు.

ఆగస్టు 25 నుంచి 9 జిల్లాల నుంచి ఉచిత స్మార్ట్ కార్డుల పంపిణీని ఆయా జిల్లాల్లో మంత్రులు, శాసనసభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పండుగ వాతావరణంలో ప్రారంభిస్తారన్నారు. మొదటి విడత 25.08.2025 నుంచి 9 జిల్లాల్లో విజయనగరం, విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి, నెల్లూరు, శ్రీకాకుళం, ఈస్ట్ గోదావరి, వెస్ట్ గోదావరి, కృష్ణా జిల్లాలు, రెండో విడత 30.08.2025 నుంచి 4 జిల్లాలు చిత్తూరు, కాకినాడ, గుంటూరు, ఏలూరు, మూడో విడత 06.09.2025 నుంచి 5 జిల్లాలు అనంతపురం, అల్లూరి సీతారామ రాజు, పార్వతీపురం మన్యం, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అనకాపల్లి, నాలుగో విడత 15.09.2025 నుంచి 8 జిల్లాలు బాపట్ల, పలనాడు, వైఎస్సార్ కడప, అన్నమయ్య, శ్రీ సత్య సాయి, కర్నూలు, నంద్యాల, ప్రకాశం జిల్లాల్లో స్మార్ట్ కార్డుల పంపిణీ చేపట్టనున్నారన్నారు.

గ్రామ/వార్డు స్థాయిలో యాప్ ఏర్పాటు చేసామని అంతేకాకుండా డాష్ బోర్డు ద్వారా స్మార్ట్ కార్డు వివరాలు కూడా చూడొచ్చన్నారు. వలస వెళ్లిన వారు నమోదు చేసుకున్న రేషన్ షాపు వద్దనే స్మార్ట్ కార్డు తీసుకోవాలని, ఇప్పటికే రేషన్ ను ఎక్కడైనా తీసుకునే విధంగా పోర్టబులిటీ చేయడం జరిగిందన్నారు. నాలుగు విడతల్లో పంపిణీ చేసేవిధంగా ప్లాన్ చేయడం జరిగిందని, ఏవిధమైన ఆలస్యం లేకుండా పంపిణీకి చర్యలు చేపట్టామని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. కార్యక్రమంలో సివిల్ సప్లైస్ ఎక్స్ అఫీషియో సెక్రటరీ సౌరవ్ గౌర్ పాల్గొన్నారు.

# అమరావతిపై అక్కసెందుకు?

(మొదటి పేజీ తరువాయి)



గడిచిన ఐదేళ్లలో అమ రావతిని ముంచేందుకు కుట్ర చేశారని గుర్తుచేశారు. ఐదేళ్ల జగన్ పాలనలో అమరావతిని నామరూపాల్లేకుండా చేయా లని ప్రయత్నించారు. అమరావతిని స్మశానంతో, ఎడారితో పోల్చి చెప్పారు. ఇవేవీ వర్కవుట్ కాకపోవడంతో తాజాగా కురుస్తున్న వర్షాలతో అమరావతి మునిగి పోయిందని పదే పదే విషం చిమ్ముతూ ఫేక్ ప్రచారం చేస్తున్నారు. ప్రజలను భయభ్రాంతులను చేసేలా కొండవీటి వాగు, ప్రకాశం బ్యారేజీ గేట్లు పనిచేయడం లేదని, పొన్నూరు, విజయవాడ నగరాన్ని వరద నీరు ముంచెత్తనుందని తప్పుడు ప్రచారానికి తెరదీశారని విమర్శించారు. ఇది ఎంత వరకు సమంజమని మంత్రి దుర్గేష్ వైసీపీని ప్రశ్నించారు. అమరావతి రాజధాని పరిధిలోని ప్రజల బాగోగులు వైకాపాకు పట్టవా అని నిలదీశారు. దమ్ముంటే రాజధానిలో స్వయంగా పర్యటించి ఎక్కడ అమరావతి మునిగిపోయిందో చూపించాలని సవాల్ విసిరారు.

భవిష్యత్ లో కూడా వరదలు వస్తే రాజధాని ప్రాంతంపై ప్రభావం పడకుండా కొండవీడు ఎత్తిపోతల పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నిర్మించిన విషయం వైకాపా మర్చిపోయిందా అని మంత్రి దుర్గేష్ నిలదీశారు. అమరావతి అత్యంత అనువైన ప్రాంతమని, సురక్షితమైన ప్రాంతమని, ఎంత భారీ వర్షాలకు, వరదలకు కూడా మునగదు అని తెలిసి కూడా రాజకీయ స్వార్థంతో పొలాల్లో ఉన్న వర్షపు నీటిని జూమ్ చేసి రాజధాని మునిగిపోయిందని దుష్ప్రచారం చేస్తే ప్రజలు నమ్ముతారని భ్రమ పడుతున్నారా అని ప్రశ్నించారు. నవ్యాంధ్ర రాజధానిని విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నిస్తే 11కే పరిమితం అయ్యారనే విషయం మర్చిపోయారా అని ఎద్దేవా చేశారు. అమరావతి మునిగిపోయిందన్న మీ కల కల్లలుగానే మిగిలిపోతుందన్నారు. మీరెలాగూ ప్రజల్లోకి రారు, కనీసం మీ నేతలనైనా పంపించి హైకోర్టు, శాసనసభ్యులు, మండలి సభ్యుల భవనాలకు వెళ్లే దారులు, సీడ్ యాక్సెస్ రోడ్డు,ఆలిండియా సర్వీస్ ఉద్యోగుల భవన సముదాయాలు, గ్రూప్ డీ ఉద్యోగుల భవనాల పరిసరాల్లో పర్యటించి వాస్తవం తెలుసుకోవాలని సూచించారు. అమరావతి ప్రతిష్టతో ఆడుకుంటే మీకు భవిష్యత్ లో 11 సీట్లు కూడా రావని హెచ్చరించారు. వైసీపీ హయాంలో రోడ్లు నరకానికి రహదారాలుగా మారాయని, అడుగడుగున గుంతలతో ప్రయాణీకులు రోడ్డెక్కాలంటే భయపడే పరిస్థితి ఉండేదని, కనీసం తట్టెడు మట్టి కూడా వేసిన పాపాన పోలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్లను నాగరికతను చిహ్నంగా భావించి తాత్కాలికంగా గుంతలను పూడ్చే కార్యక్రమం చేపట్టి గుంతల రహిత ఆంధ్రప్రదేశ్ కు బాటలు వేసిందన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి చూసి ఓర్వలేకపోతున్నారని విమర్శించారు. 40 శాతం ఓటు షేర్ వచ్చిందని చెప్పుకునే వైసీపీకి ప్రజల కష్టాలు పట్టవా అని ప్రశ్నించారు. అసెంబ్లీకి వచ్చి ప్రజల సమస్యలపై మాట్లాడే ధైర్యం లేని వైసీపీ సామాజిక మాధ్యమాల ద్వారా ఫేక్ ప్రచారం చేస్తుందన్నారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో కూటమి కార్యకర్తలు ప్రజలకు సేవా కార్యక్రమాలు చేస్తుంటే వైసీపీ చోద్యం చూస్తోందని, ఏసీల క్రింద కూర్చొని ప్రజలను తప్పుదారి పట్టిస్తోందని మండిపడ్డారు. పార్టీ నేతలు ఒక్కొక్కరు పార్టీని విడిచి వెళ్తుంటే కాపాడుకోలేని వైకాపా మునిగిపోయే నావ అని మంత్రి దుర్గేష్ ఘాటుగా విమర్శించారు. వరదల విషయంలో తప్పుడు కథనాలు, తప్పుడు ప్రచారాలు చేస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.

# విశ్వంబరుడి 70వ జన్మదిన వేడుకలు



**బ్రహ్మంగారిమఠం, (జర్నలిస్ట్ ఫైల్)** బ్రహ్మంగారిమఠం పట్టణం నందు పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి 70వ జన్మదినోత్సవ సందర్భంగా నాలుగు రోడ్ల సెంటర్ నందు మెగా అభిమానుల మధ్య బాణ సంచాలు కాల్చి కేక్ కటింగ్ చేసి అభిమానులకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంబిశెట్టి వెంకటసుబ్బయ్య పత్తి సురేష్ కొక్కు రవి కోనేటి నాగరాజ్ వినోద్ కొండయ్య తిప్పన రాఘవ పసుపులేటి సుధాకర్ పాడి చంద్రబాబు కటారి రమణ బాబు మరియు చిరంజీవి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.

# అవసరం మేరకే యూరియా వాడండి

(మొదటి పేజీ తరువాయి)

మార్క్ ఫెడ్ కు ,ప్రైవేట్ వ్యాపారులకు ప్రస్తుతం ఉన్న యూరియా పంపిణీ నిష్పతి 50:50 నుండి 70:30 ఉండేలా చూడాలని ఉన్నతాధికారులను ఆదేశించారు . యూరియా వినియోగం ను వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు దారి మళ్ళకుండా గట్టి నిఘా వ్యవస్థను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించారు .

తక్షణమే జిల్లాల పరిధిలో పోలీస్ ,రెవెన్యూ ,పరిశ్రమలు తదితర శాఖలతో సంయుక్త విభాగాల పర్యవేక్షణ బృందాలను ఏర్పాటు చేసి తనికీలు చేపట్టాలని తెలిపారు .

మార్క్ ఫెడ్ బఫర్ కేటాయింపులనుండి గ్రామ సచివాలయ పరిధి లోని రైతు సేవా కేంద్రం లకు ఎరువులను సకాలములో అందించే ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీటికి అయ్యే రవాణా ఖర్చును ప్రభుత్వం భరించే విధముగా ప్రతిపాదనలను పంపాలని కోరారు .

రాజశేఖర్ వ్యవసాయ ప్రత్యేక కార్యదర్శి మాట్లాడుతూ చాలా ప్రాంతాలలో రైతులు రాబోవు రోజులలో యూరియా సరఫరా లో ఇబ్బందులు ఉంటాయనే తప్పుడు సందేశం ప్రచారంలో ఉండటం ద్వారా ,అవసరం కన్నా ఎక్కువ మొత్తములో ముందుగా కొనుగోలు చేసి ,నిల్వ చేస్తున్నారని తెలిపారు .ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కు 6.22 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించగా , రబీ సీజన్ కు 9.38 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను కేంద్రం కేటాయించడం జరిగిందని ,రైతులు ఎటువంటి అభద్రతకు,ఆందోళనకు గురయ్యి ఎక్కువ మొత్తంలో ఎరువులను ముందుగానే కొనుగోలు చేయాల్సిన అవసరం లేదని తెలిపారు .

రాజశేఖర్ మాట్లాడుతూ రైతులు ఎరువులను కొనుగోలు చేసినపుడు ఈ పోస్-మెషిన్ ద్వారా ఈ కే వై సి విషయములో రైతులే తప్పనిసరిగా వేలి ముద్రలు వేయాలనే నిబంధనను ,రాష్ట్ర ప్రభుత్వముల కోరిక మేరకు 2018 నుండి తొలగించడం జరిగిందని ,వీటిని అవకాశంగా చేసుకుని కొంతమంది ఈ అవకాశం ను దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు .కేంద్రం జరుపుతున్న సమీక్షలలో ఎరువులను వ్యవసాయేతర పరిశ్రమల అవసరాలకు వాడితే ,క్లాస్ 25 ప్రకారం చర్యలు తీసుకోవటం లో రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి చొరవ ,శ్రద్ధ చూపటం లేదని అంటున్న దరిమిలా ,జిల్లా కలెక్టర్లు టీమ్ లను ఏర్పరిచి ,ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటూ , కేసులు నమోదు చేయాలని కలెక్టరులను కోరారు .

రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయానంద్ అడిగిన విషయాలకు రాష్ట్ర వ్యవసాయ



సంచాలకులు డిల్లీ రావు మాట్లాడుతూ ఇప్పటివరకు ఖరీఫ్ సీజన్ లో వివిధ ఏజెన్సీ ల ద్వారా ఎరువుల కేటాయింపులు ,జోన్ ల వారీగా ఎరువుల సరఫరా,పంపిణీ పరిమాణాన్ని తెలిపారు . రాష్ట్రములో ముందుగా వర్షాలు సమృద్ధిగా కురవడం , వరదల వల్ల కాలువలలో ,నదులలో నీరు బాగా చేరి ,శివారు ప్రాంతాలకు విస్తరించడం వల్ల వరి నాట్లు ముమ్మరంగా జరుగుతున్నాయని ,మొక్కజొన్న పంట విస్తీర్ణం ఎక్కువగా పెరగటం జరిగిందని , పై పాటుగా మెట్ట పంటలలో ఎరువులను అందించటం వల్ల 83000 మెట్రిక్ టన్నుల ఎరువులను వాడకం జరిగిందని తెలిపారు .

# పేదలకు ఇళ్ళస్థలాలంటు వారి పొట్టగొట్టిన వైసిపి ప్రభుత్వం



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** పేదలందరికీ ఇళ్ల స్థలాలంటూ వారి పొట్ట కొట్టిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వమని ఇళ్ల స్థలాల కొనుగోలు పేరుతో, గృహ నిర్మాణాల పేరుతో కోట్లు దోచారని, ఆ లెక్క తేలుస్తామని, ఈ విషయంలో వారిని కాపాడే ప్రయత్నం ఎవరు చేసిన వదిలేది లేదని పట్టభద్రులు ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పట్టణ మండల కమిటీలు ప్రకటించిన అనంతరం ఎమ్మెల్సీ ఆలపాటి మాట్లాడుతూ తొలి అడుగు సుపరిపాలన కార్యక్రమంలో ప్రతి ఇంటికి వెళ్లిన సందర్భంలో, తమ దృష్టికి వచ్చిన ఇళ్ల పట్టాలు ఇచ్చారు, స్థలాలు ఎక్కడా అని, అంశాన్ని ప్రస్తావిస్తూ గృహ నిర్మాణాల పేరుతో, అనదికారికంగా 130 కోట్ల రూపాయలు, టర్న్ అవర్ చేసారని, ముగించే సమయానికి రెండు కోట్ల రూపాయలు ఉందని, ఆనగదు సీజ్ చేయడం జరిగిందన్నారు. దోషులందరికీ శిక్ష పడాలన్నారు. ఇంటి స్థలాల మెరక పేరుతో కొంత పోగేశారని, లెక్క సమాధానం లేదని, ఆ లెక్కలు తేలుస్తామని అన్నారు. ఇటువంటి మోసాలకు పాల్పడిన వారిని, కాపాడే ప్రయత్నం ఎవరు చేయాలని చూసినా వదిలేది లేదన్నారు. పేదవారికి ఇళ్ల పేరుతో ప్రజాధనాన్ని దుర్వినియోగం చేశారని ఆరోపించారు. మీడియాసమావేశంలో పార్టీలోని వివిధస్థాయి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇకపై ప్రతిఏటా డీఎస్సీ !



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రాష్ట్రచరిత్రలో తొలిసారిగా 16,347 పోస్టులతో మెగా డిఎస్సీ ప్రకటించి, విజయవంతంగా నిర్వహించాం. ఇకపై ప్రతిఏటా డిఎస్సీ ప్రకటించి ఖాళీలను భర్తీచేయనున్నట్లు రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. ఉండవల్లి నివాసంలో విద్యాశాఖపై రాష్ట్రస్థాయి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అనవసరమైన శిక్షణా కార్యక్రమాలతో ఉపాధ్యాయుల విలువైన సమయాన్ని వృధా చేయవద్దు. ప్రభుత్వ విద్యలో విద్యాప్రమాణాలను మెరుగుపర్చేందుకు గత 14నెలలుగా సమర్థవంతంగా సంస్కరణలు అమలుచేశాం, సంస్కరణల అంతిమ లక్ష్యం అభ్యసన ఫలితాలే. మెరుగైన ఫలితాలపై దృష్టిసారించాల్సిన బాధ్యత అధికారులు, ఉపాధ్యాయులపై ఉంది. అసర్ నివేదిక ప్రకారం ఎఫ్ఎల్ఎన్ (ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ) ప్రోగ్రామ్ అమలులో జాతీయస్థాయిలో రాష్ట్రం 14వస్థానంలో ఉంది, ఈ పరిస్థితిలో మార్పు రావాలి. మెరుగైన ర్యాంక్ సాధించేందుకు నిర్మాణాత్మకమైన చర్యలు చేపట్టాలి. దేశంలోనే మొట్ట మొదటి సారిగా ప్రతి బిడ్డకు గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ ఒక హక్కుగా ఇవ్వబోతున్నాం. ఉపాధ్యాయుల సహకారంతో మారుమూల ప్రాంతాల్లో ఉన్న ప్రతి బిడ్డకి గ్యారెంటీడ్ ఎఫ్ఎల్ఎన్ అందించడమే లక్ష్యంగా పనిచేద్దాం అని మంత్రి అన్నారు.

**తల్లికి వందనం చివరి దశ నిధుల విడుదల:** తల్లికి వందనం కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలుచేశాం, చివరి విడతగా పెండింగ్ దరఖాస్తులను ఆమోదిస్తూ రూ. 325కోట్లు విడుదల చేశాం. విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా 2024-2025 ఫీజు రీఎంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రంలో కొత్తగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాలు, కేంద్రీయ విద్యాలయాలకు దాతల సహకారంతో భూసేకరణకు చర్యలు తీసుకోవాలి. తమిళనాడు, పంజాబ్, గుజరాత్ వంటి రాష్ట్రాల్లో అమలుచేస్తున్న విజయవంతమైన విధానాలను అధ్యయనం చేసి, ఉత్తమమైన ప్రీస్కూల్ పాలసీని సిద్ధంచేయండి. నిర్ణీత క్యాలండర్ ప్రకారం మండల, జిల్లా, రాష్ట్రస్థాయిలో సైన్స్ & స్పోర్ట్స్ ఫేర్ లు నిర్వహించాలి. ఇందుకోసం శాప్ సహకారం తీసుకోండి. రాజ్యాంగ దినోత్సవం నాడు అసెంబ్లీ లో విద్యార్థులచే ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి స్పీకర్ గారి అనుమతితో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుండి విద్యార్థులను ఎంపిక చెయ్యాలని ఆదేశించారు.

**మౌలిక సదుపాయాలకు దాతల సహకారం :** రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు, మోడల్ స్కూళ్లలో కీలకమైన మౌలిక సదుపాయాల అభివృద్ధికి దేశ, విదేశాల్లో స్థిరపడిన ప్రముఖులు, దాతల సహకారం తీసుకోవాలి. ఆసక్తిగల తమ గ్రామాల్లోని స్కూళ్లను దత్తత తీసుకునేలా ఆయా స్కూళ్లకు అవసరమైన మౌలికసదుపాయాలతో ప్రత్యేకమైన వెబ్ సైట్ రూపొందించాలి. జాతీయస్థాయిలో పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థల సహకారాన్ని కూడా తీసుకోవాలి. రాష్ట్రంలోని అనంతపురం, నెల్లూరు, ఏలూరు, కడప చిత్తూరులలో ఆధునీకరించిన సైన్స్ సెంటర్లను త్వరగా ప్రారంభించి, విద్యార్థులకు ఉపయోగకరంగా తీర్చిదిద్దండి. రాష్ట్రవ్యాప్తంగా మంజూరైన 125 ఆటిజం సెంటర్ల నిర్మాణాలను వెంటనే ప్రారంభించి, ఏడాదిలో పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలి.

**దేశంలోనే అత్యుత్తమంగా సెంట్రల్ లైబ్రరీ :** దేశంలోనే అత్యుత్తమ మోడల్ తో అమరావతిలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణాన్ని చేపట్టాలి. 2లక్షల చదరపు అడుగుల్లో డిజైన్ చేస్తున్న ఈ లైబ్రరీ నిర్మాణాన్ని ఏడాదిలోగా పూర్తిచేసేలా చర్యలు తీసుకోండి. విశాఖపట్నం జగదాంబ సెంట్రల్ లో ప్రతిపాదించిన రీజనల్ లైబ్రరీని 50వేల అడుగుల్లో నిర్మించేందుకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిందిగా మంత్రి లోకేష్ ఆదేశించారు. రాష్ట్రంలో పబ్లిక్ లైబ్రరీల బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలపై మంత్రి లోకేష్ చర్చించారు. పబ్లిక్ లైబ్రరీల్లో నిర్ణీత సమయాలను ఖచ్చితంగా అమలుచేసేలా సిబ్బందికి ఫేషియల్ రికగ్నిషన్ విధానాన్ని అమలుచేయండి. ఉమ్మడిజిల్లా కేంద్రాల్లో ప్రస్తుతం 13మాత్రమే జిల్లా గ్రంథాలయాలు ఉన్నాయి. వాటితో పాటు కొత్తగా ఏర్పాటైన జిల్లా కేంద్రాల్లో కూడా జిల్లా గ్రంథాలయాలు ఏర్పాటుచేసేలా చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ గ్రంథాలయాలను అనుసంధానిస్తూ ఇంటిగ్రేటెడ్ కామన్ సాఫ్ట్ వేర్, వెబ్ సైట్ రూపొందించాలి. అందులో పెండింగ్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్, బుక్ యాక్సెస్, లైబ్రరీ మేనేజ్ మెంట్ వివరాలను అందుబాటులో ఉంచాలి.

**సెస్సు నిధులతో లైబ్రరీల అభివృద్ధి :** స్థానిక సంస్థలనుంచి సుమారు రూ. 213 కోట్ల రూపాయల మేర సెస్సు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి. వాటిని రాబట్టి లైబ్రరీలను అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలి. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ లైబ్రరీల్లో విజ్ఞానవంతమైన కమ్యూనిటీ కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థుల్లో ఆసక్తి పెంపొందించేందుకు చర్యలు తీసుకోవాలి. నేషనల్ మిషన్ ఫర్ లైబ్రరీ నుంచి రాష్ట్రానికి మంజూరైన నిధులను సద్వినియోగం చేసుకోవాలి. ఇందులో రాజమండ్రి గ్రంథాలయానికి రూ. 87లక్షల రూపాయలు మంజూ-రయ్యాయి. ఈ ఏడాది ప్రభుత్వ లైబ్రరీల్లోని పుస్తకాలతో ప్రిపేరైన 350మందికి కానిస్టేబుల్ ఉద్యోగాలు లభించాయి. లైబ్రరీల వల్ల కలిగే ప్రయోజనాలపై పెద్దఎత్తున క్యాంపెయిన్ నిర్వహించాలి. పోటీపరీక్షలకు అవసరమైన అన్నిరకాల పుస్తకాలు లైబ్రరీల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి లోకేష్ అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, పాఠశాల విద్య కమిషనర్ విజయరామరాజు, ఇంటర్మీడియట్ విద్య కమిషనర్ కృతికా శుక్లా, సర్వశిక్ష స్టేట్ ప్రాజెక్ట్ డైరక్టర్ బి. శ్రీనివాసరావు, విద్యా మౌలిక సదుపాయాల సంస్థ ఎండి సిఎన్ దీవెన్ రెడ్డి, పబ్లిక్ లైబ్రరీస్ డైరక్టర్ కృష్ణమోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను యజమాని పేరుతోనే ఉండాలి



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** ఆస్తి పన్ను తప్పనిసరిగా ఆస్తి యజమాని పేరుతోనే ఉండాలని, ఇప్పటికీ ఆ విధంగా లేని వారు ఈ నెలాఖరు లోపు సంబంధిత వార్డ్ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని గుంటూరు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ స్థాయి కార్యక్రమంగా సెప్టెంబర్ 1వ తేదీ నుండి నక్షా (నేషనల్ జియోస్పేషియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే ఆఫ్ అర్బన్ హాబిటేషన్స్) ప్రకారం రీ సర్వే చేపడతామని కమిషనర్ వెల్లడించారు. ఆ సర్వే ప్రకారం ఆస్తి పన్ను కలిగిన వారికి ఓనర్‌షిప్ కార్డు జారీ చేయబడుతుందని తెలిపారు.

కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో ఇప్పటికే రిజిస్ట్రేషన్ జరిగే సమయంలోనే ఆటో మ్యూటేషన్ ప్రక్రియ కొనసాగుతోందని చెప్పారు. అయితే, రిజిస్ట్రేషన్ పూర్తయినా ఆస్తి పన్నులో పేరు మార్పు చేయని వారు ఈ నెలాఖరు లోపు దరఖాస్తు చేయాలని సూచించారు. ఇందుకోసం అటెస్టెడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్, ప్రస్తుత ఆస్తి మార్కెట్ వ్యాల్యూ సర్టిఫికేట్, సెల్ఫ్ డిక్లరేషన్, ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన రశీదు, ఆస్తి యజమాని ఆధార్ కాపీలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. వివరాలకు స్థానిక రెవెన్యూ ఇన్స్పెక్టర్లను సంప్రదించాలని కమిషనర్ పులి శ్రీనివాసులు సూచించారు.

# స్త్రీ శక్తి పథకం - ప్రతి మహిళకు ఆశీర్వాదం : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

● **మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి**



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** మహిళల శ్రేయస్సు, సాధికారత కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్త్రీ శక్తి పథకం అమలు స్థితిని తెలుసుకోవడానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి శుక్రవారం గుంటూరు పల్నాడు బస్ స్టాండ్‌ను సందర్శించారు.

ఈ సందర్భంగా అక్కడి మహిళా ప్రయాణికులతో ఎమ్మెల్యే గళ్ళా మాధవి నేరుగా ముచ్చటిస్తూ..."ఈ పథకం ద్వారా మీకు కలుగుతున్న లాభాలు ఏమిటి? ఎలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి?" అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం నర్సరావుపేటకు వెళ్ళే పల్లె వెలుగు బస్సులో స్వయంగా ఎక్కి, మహిళలతో పాటు కూర్చుని ప్రయాణించి, వారి అనుభవాలను తెలుసుకున్నారు. మహిళలు ఎమ్మెల్యే గళ్ళా మాధవితో మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం వలన మా ప్రయాణ ఖర్చులు గణనీయంగా తగ్గాయి. ఇప్పుడు భయపడకుండా, స్వేచ్ఛగా ప్రయాణించగలుగుతున్నాం. ఇది మాకు నిజంగా ఎంతో ఉపశమనం కలిగించిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గళ్ళా మాధవి, మహిళలతో మాట్లాడుతూ స్త్రీ శక్తి పథకం ప్రతి మహిళకు ఒక రక్షణ కవచంలా మారింది. ఆర్థిక భారం తగ్గి, భద్రతతో కూడిన ప్రయాణం చేయగలగడం ఈ పథకం ప్రధాన విజయంగా చెప్పుకోవచ్చు. ఇది కుటుంబానికి ఉపశమనం కలిగించడమే కాకుండా, మహిళల సాధికారతకు దోహదపడుతోంది. గ్రామీణం నుండి పట్టణం వరకు మహిళలు ధైర్యంగా బయటికి వచ్చి స్వేచ్ఛగా ప్రయాణించేందుకు ఇది తోడ్పడుతోంది. ప్రతి మహిళకు భరోసా కలిగించేలా ప్రభుత్వం కృషి చేస్తోంది. సాధారణ ప్రజల సమస్యలు వినడం, వారి అభిప్రాయాలు తెలుసుకోవడం నా ప్రధాన ధ్యేయం. భవిష్యత్తులో ఈ పథకం ప్రయోజనాలను మరింత విస్తరించి, మెరుగైన సౌకర్యాలు కల్పించేలా ప్రభుత్వంతో చర్చిస్తాం" అని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గళ్ళా మాధవి మహిళలతో నేరుగా మమేకమై, వారి అనుభవాలను విన్న తీరు ప్రజల్లో విశేష స్పందన లభించింది. సాధారణ ప్రయాణికులతో కలిసి బస్సులో ప్రయాణించిన ప్రజాప్రతినిధిగా గళ్ళా మాధవి శైలి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

# "గర్భిణీ స్త్రీలు పోషకాహార విలువలు కలిగిన ఆహార పదార్థములు తీసుకోవాలి"



● **జిల్లావైద్యఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కొర్ర విజయలక్ష్మి**

**కొలకలూరు, (జర్నలిస్ట్ ఫైల్):** కొలకలూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రములో పి.యం.ఎస్.యం.ఎ. కార్యక్రమము జరిగినది ఈ కార్యక్రమములో జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారిణి డాక్టర్ కొర్రవిజయలక్ష్మి హాజరు అయి గర్భవతులు తీసుకోవలసిన తగు జాగ్రత్తలు , మరియు పౌష్టికాహారముతీసుకొనుటవలన ఉపయోగాలు. కిల్కారి కాల్ లు వినాలని, కొలకలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రములో కాన్పులు జరగాలని సూచించారు. ఈ కార్యక్రమములో గర్భవతులు కు ఆరోగ్య పరీక్షలు నిర్వహించుట జరిగినది. ఈ కార్యక్రమములో తమసొంత గ్రామంలో రిటైర్డ్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్ నీరద, 60మంది గర్భవతులకు తమ సొంత నిధులతో పౌష్టికాహారం కిట్ అందచేయుట జరిగినది. ఈ కార్యక్రమములో తెనాలి డిప్యూటీ డీఎం హెచ్ ఓ డాక్టర్ ఈరుగులఅన్నపూర్ణ ,జిల్లావ్యాధి నిరోధక టీకాలఅధికారి డాక్టర్ అమర్తలూరి శ్రావణ్ బాబు,ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ చెన్నం శెట్టివెంకటసుబ్బారావు, డాక్టర్ యు దిలీప్, సూపర్వైజర్స్ వావిలాల సీతారామశాస్త్రి, ఏఎన్ఎంలు,యం. యల్. హెచ్ పి లు,ఆశా కార్యకర్తలు, సిబ్బంది పాల్గొన్నారు.

# వైసీపీలో దళితులకు సముచిత స్థానం లేదు



**మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో దళిత సామాజిక వర్గం వారికి ప్రాధాన్యత లేకపోగా, అవమానాలకు గురి చేస్తున్నారని ఆ పార్టీ ఆత్మకూరు గ్రామ అధ్యక్షుడు జాలాది నాగేశ్వరరావు మండి పడ్డాను. ఈ సందర్భంగా శుక్రవారం మధ్యాహ్నం గ్రామంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి సంచలన వ్యాఖ్యలు చేశారు. వైఎస్ఆర్సిపిలో పార్టీ కార్యక్రమాలకు సంబంధించి కనీసం సమాచారం కూడా తనకు ఇవ్వటం లేదని వాపోయారు. కేవలం దళిత సామాజిక వర్గానికి చెందిన వాడిననే తనను అవమానాలకు గురి చేస్తున్నారని తెలిపారు. పార్టీలో ఓ అగ్రకుల వర్గం వారు దళితుల పట్ల అవమానకరంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. తనను మానసికంగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని అమరావతి మునుగుతోంది అంటూ విష ప్రచారాన్ని చేయటం వైఎస్ఆర్సిపిలో సాధారణమైపోయిందని అన్నారు. రాజధాని అమరావతి నిర్మాణం వేగంగా జరుగుతున్న సమయంలో ఇది ఓర్వలేక తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని అన్నారు. గతంలో ఓ ఛానల్ లో అమరావతి వేశ్యల రాజధాని అంటూ డిబేట్ లో మాట్లాడినప్పటికీ కనీసం వైఎస్ఆర్సిపి తరఫున ఖండించకపోవడం అమరావతి పట్ల ఎంత చిన్నచూపు ఉందో అర్థం అవుతుందని విమర్శించారు.. రాజధాని అమరావతిలో దళితులు ఎక్కువగా ఉన్నందునే ఈ విధమైన విష ప్రచారానికి వైఎస్ఆర్సిపి తెరతీసిందని ఆరోపించారు. అమరావతి అభివృద్ధిని అడ్డుకోవాలని వైఎస్ఆర్సిపి కుట్రలు పన్నిందని పేర్కొన్నారు. ప్రజలు వైఎస్ఆర్సిపి కుట్రలను గమనించి కేవలం 11 సీట్లకు పరిమితం చేశారని ఇదే విధమైన తీరును కొనసాగిస్తే ఆ 11 సీట్లు కూడా వచ్చే పరిస్థితి ఉండదని మండిపడ్డారు. ఈ సమావేశంలో చిట్యాల శీను, కొమ్మ సామ్యూల్, సంపత్, చిట్యాల పెద్ద శ్రీనివాసరావు, కొండపల్లి మధుబాబు, ప్రభాకర్, ధర్మారావు, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# యూరియా కొరత రావివ్వం



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** యూరియా సరఫరా విషయంలో రైతులు ఆందోళన చెందొద్దని వ్యవసాయ శాఖ భరోసా ఇస్తోంది. అవసరానికి మించి ఎరువులు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ శాఖ అధికారులు స్పష్టం చేస్తున్నారు. గత ఖరీఫ్ సీజన్ కంటే ప్రస్తుత ఖరీఫ్ సీజన్లోనే ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని అధికారులు చెప్పారు. గతం కంటే ఇప్పుడు ఎరువులను ఎక్కువగా సరఫరా చేశామని వ్యవసాయ శాఖ అధికారులు వివరించారు. అలాగే రైతులు కూడా అవసరానికి తగ్గట్టే యూరియాను కొనుగోలు చేయాలని అధికారులు సూచిస్తున్నారు. రైతుల ఎరువుల అవసరాలను తీర్చేందుకు... సమయానికి, సమృద్ధిగా ఎరువులు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ పని చేస్తోందని వ్యవసాయ శాఖ స్పష్టం చేస్తోంది. క్షేత్రస్థాయిలో యూరియా, ఎరువుల కొరత లేకుండా ఉండేలా విజిలెన్స్ నిఘా పెట్టిందని చెప్పారు. అలాగే ధరలు పెరగకుండా చూస్తున్నామని అధికారులు చెబుతున్నారు. 2025 ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో ఎరువుల వినియోగం గణనీయంగా పెరిగింది. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని వ్యవసాయ శాఖ ప్రణాళికలతో ఎరువుల సరఫరా చేపట్టింది. గత ఖరీఫ్ సీజన్‌లో మొత్తం 8,76,928 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించగా, ఈ సంవత్సరం అదే కాలానికి 10,96,239 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగమయ్యాయి. అంటే, గత సంవత్సరం కంటే 2,19,311 మెట్రిక్ టన్నులు అధికంగా ఎరువులను రైతులు కొనుగోలు చేశారు.

**ఎరువుల వినియోగం ఇలా... :** యూరియా వినియోగం 2024లో 3,74,290 మెట్రిక్ టన్నుల నుంచి ఈసారి 4,57,727 మెట్రిక్ టన్నులకు పెరిగింది. ఇది 83,436 మెట్రిక్ టన్నుల అధిక వినియోగాన్ని సూచిస్తోందని వ్యవసాయ శాఖ వెల్లడించింది. డీఏపీ వినియోగం 1,17,582 మెట్రిక్ టన్నుల నుంచి 1,37,884 మెట్రిక్ టన్నులకు పెరిగి 20,302 మెట్రిక్ టన్నుల పెరుగుదల కన్పిస్తోన్న విషయాన్ని అధికారులు వివరిస్తున్నారు. పొటాష్ వినియోగం 39,054 మెట్రిక్ టన్నుల నుంచి 54,276 మెట్రిక్ టన్నులకు పెరిగి 15,222 మెట్రిక్ టన్నుల మేర పెరిగిందని అధికారులు చెబుతున్నారు. ఇక కాంప్లెక్స్ ఎరువులు 2,83,866 మెట్రిక్ టన్నుల నుంచి 3,74,229 మెట్రిక్ టన్నులకు చేరి 90,363 మెట్రిక్ టన్నుల వినియోగం ఎక్కువైంది. సూపర్ ఫాస్ఫేట్ వినియోగం కూడా 62,136 మెట్రిక్ టన్నుల నుంచి 72,123 మెట్రిక్ టన్నులకు పెరిగి 9,987 మెట్రిక్ టన్నుల పెరుగుదల కనబరిచిందని అధికారులు చెప్పారు.

**మార్క్ ఫెడ్ కు మరింతగా ఎరువుల కేటాయింపులు :** యూరియా...ఎరువుల కొరత రాకుండా నెలవారీ సరఫరా ప్రణాళికలు అమలు చేసి, అవసరమైన సమయంలో అవసరమైన పరిమాణంలో ఎరువులు అందుబాటులోకి తీసుకువస్తున్నామని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు. కొందరు రైతులు అవసరానికి మించి యూరియాను కొనుగోలు చేస్తున్నారని దీని వల్ల ఇబ్బందులు వస్తున్నాయని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్ సీజన్ కోసమే కాకుండా.. రబీ సీజన్ నిమిత్తమూ ఇప్పుడే ఎరువులను కొనుగోలు చేస్తున్నట్టు తాము గుర్తించినట్టు అధికారులు వివరిస్తున్నారు. రబీ సీజన్లో కూడా ఎరువులకు ఎలాంటి ఇబ్బంది ఉండదని... రబీ సీజన్ నిమిత్తం 9.22 లక్షల మెట్రిక్ టన్నుల మేర ఎరువులు ఏపీకి కేటాయించారని అధికారులు చెబుతున్నారు. రైతులకు యూరియా సరఫరాలో ఇబ్బంది లేకుండా ఉండేలా అందుబాటులో ఉంచామని వెల్లడిస్తున్నారు.

# సేవారంగంలో మహాస్టార్ చిరంజీవి



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** స్థానిక కూరగాయల మార్కెట్ సెంటర్లో మెగాస్టార్ అభిమానుల ఆధ్వర్యంలో శుక్రవారం చిరంజీవి 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కూరగాయల మార్కెట్ సెంటర్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో చిరంజీవి అభిమానులు జనసేన నాయకులు ఆత్మీయ అతిథులుగా పాల్గొని అభిమానులు ఏర్పాటు చేసిన భారీ కేకును కట్ చేసి మెగాస్టార్ చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జనసేన సీనియర్ నాయకులు తోటకూర వెంకటరమణ రావు మాట్లాడుతూ కష్టం విలువ తెలిసిన నటుడు మెగాస్టార్ చిరంజీవి అని అన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయవాది హరిదాసు గౌరీ శంకర్ అధ్యక్షత వహించగా, జనసేన నాయకులు షేక్ ఇస్మాయిల్, కోటేశ్వరరావు,రమేష్, వల్లెం మురళి, గ్యాలం వేణు తదితర అభిమానులు పాల్గొన్నారు.

# రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలి



**గుంటూరు(క్రైమ్),(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు ఈస్ట్ పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ఐపీఎస్ సాధారణ వార్షిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో భాగంగా పోక్సో కేసులు,గంజాయి, తీవ్ర నేరాలకు సంబంధించిన కేసుల రికార్డులు పరిశీలించి, ఆ కేసుల దర్యాప్తు పురోగతిని పరీక్షించారు. దీర్ఘ కాలంగా పెండింగులో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా న్యాయస్థానంలో నిందితులకు శిక్షలు పడే విధంగా కృషి చేయాలని సూచించారు.

ప్రతి కేసు నమోదు చేసిన వెంటనే ఆ కేసుకు సంబంధించిన ప్రతి అంశాన్ని రికార్డుల్లో సమయానుకూలంగా పొందుపరచుకోవాలని, త్వరితగతిన దర్యాప్తు పూర్తిచేసి న్యాయస్థానాల్లో ఛార్జ్ షీట్ దాఖలు పరచాలని సూచించారు. కేసుల్లోని రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉన్నప్పుడు మాత్రమే న్యాయస్థానాల్లో నేరస్తులకు శిక్షలు అమలయ్యే విధంగా చూడగలమన్నారు.

రౌడీ షీటర్ల కార్యకలాపాలను, గంజాయి - సరఫరా, విక్రయం, వినియోగం చేసే వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసి, వారు చేసే చట్ట వ్యతిరేక కార్యకలాలను నిరోధించాలని ఆదేశించారు.

ప్రస్తుతం కొద్ది రోజుల్లో రానున్న వినాయక చవితి ఉత్సవాలను దృష్టిలో పెట్టుకుని ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గతంలో ఏవైనా ఘటనలు జరిగుంటే వాటికి కారణమైన వారిని బైండ్ ఓవర్ చేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఈస్ట్ పోలీస్ సబ్ డివిజన్ డిఎస్పీ అబ్దుల్ అజీజ్, లాలాపేట సీఐ శివ ప్రసాద్, కొత్తపేట సీఐ వీరయ్య చౌదరి , పాత గుంటూరు సీఐ వెంకట ప్రసాద్ , ఎస్పీ సీసీ ఆదిశేషు తదితరులు పాల్గొన్నారు.

# నేడు కేంద్ర పర్యాటక బృందం దేవాదాయ శాఖ కమిషనర్

**బ్రహ్మంగారిమఠం (జర్నలిస్ట్ ఫైల్) :** బ్రహ్మంగారిమఠం గుడి అభివృద్ధిలో భాగంగా శనివారం బ్రహ్మంగారి మఠానికి పర్యాటక శాఖ కేంద్ర బృందం వారు రానున్న నేపథ్యంలో ముందుగా పర్యాటకశాఖ డి ఈ కడప వారు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి మఠం మరియు జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి మఠం పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఆలయాల అభివృద్ధిలో భాగంగా ఎక్కడెక్కడ ఏ ఏ అభివృద్ధి పనులు చేపట్టాలి ఎక్కడ సుందరీకరణ పనులు చేయించాలి రావడం కోసం స్థలాలను పరిశీలించారు. అంతకుముందు వారు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి మఠం జగన్మాత శ్రీ ఈశ్వరి దేవి అమ్మవారి మఠంను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు డి ఇ శ్రీనివాస్ యాదవ్ వీరి వెంట దేవాదాయ శాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శంకర్ బాలాజీ పాత్రికేయులు చంద్రశేఖర్ రఘు భారతీయ జనతా పార్టీ జిల్లా మాజీ కార్యవర్గ సభ్యులు చంద్రకాంతం ఈశ్వరయ్య తదితరులు ఉన్నారు.

# హత్యకేసులో నిందితుడు అరెస్ట్

**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** బిచ్చగాడికి ఉరివేసి చంపిన నిందితుడిని అరెస్ట్ చేసినట్లు త్రీటౌన్ సిఐ ఎస్ రమేష్ బాబు పేర్కొన్నారు. స్థానిక త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ లో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సిఐ,ఎస్. రమేష్ బాబు కేసు పూర్వపరాలను మీడియాకు వివరించారు. జూన్ 8వ తేదీన రైల్వే స్టేషన్ వంతెన వద్దగల సాయిబాబా గుడి వెనుక ఉన్న విజయ సారథి టింబర్ డిపో షాప్ ముందర నిద్రిస్తున్న వెంకటనారాయణ అని వృద్ధ బిచ్చగాడిని, కృష్ణాజిల్లా నాగాయలంకకు చెందిన కొల్లి రాజేష్ అని మరో బిచ్చగాడు, వృద్ధుడి వద్ద ఉన్న డబ్బులను దొంగిలించే ప్రయత్నంలో,ప్రతిఘటించిన వృద్ధుడి మెడకు ఉరివేసి హతమార్చినట్లు, సీసీ కెమెరా ఫుటేజ్ ద్వారా ఆలస్యంగా వెలుగు చూసిందని అన్నారు. నిందితుడు కొల్లి రాజేష్ ను కబేళా వంతెన దగ్గర గురువారం సాయంత్రం అదుపులోకి తీసుకున్నట్లు సిఐ రమేష్ బాబు వివరించారు. ఈ సందర్భంగా నిందితుడిని మీడియా సమావేశంలో హాజరు పరిచారు. తొలుత వృద్ధుడి మృతి, 194 బి ఎన్ ఎస్ ఎస్ గా కేసు రిజిస్టర్ చేశామని, పోస్టుమార్టం రిపోర్ట్ వచ్చిన తర్వాత మర్డర్ కేసుగా గుర్తించి, సీసీ కెమెరా ఆధారాలతో ముద్దాయిని గాలించి పట్టుకున్నట్లు వివరించారు. ఈ మీడియా సమావేశంలో త్రీటౌన్ ఎస్సైలు షేక్ కరిముల్లా,ప్రకాష్, సిబ్బంది ఉన్నారు.

# రైల్వే శాఖకు సహకరిస్తాం




**కాకుమాను,(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు రైల్వే డివిజనల్ మేనేజర్ సుధేష్ణ సేన్ ను ప్రత్తిపాడు నియోజకవర్గ శాసనసభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా శ్యామలనగర్ నుంచి వెంగలయమపాలెం వరకు వెళ్ళే రైల్వే రోడ్ మార్గములో ఈ మధ్య కాలంలో కొన్ని అసాంఘిక కార్యక్రమాలు జరిగిందన రైల్వే వారు రోడ్ మూసివేయటం, సెక్యూరిటీ తో రాకపోకలు బందు చేయటం జరిగిందనీ. ప్రస్తుతం గుంటూరు నగరం లో పలు అభివృద్ధి పనులలో భాగంగా రైల్వే బ్రిడ్జిలు పనులు జరుగుతున్నందున ప్రజల అవసరాల దృష్ట్యా వెంగలయపాలెం నుంచి శ్యామలనగర్ గేట్ వరకు స్కూల్ విద్యార్థులు, చిన్న పనులు చేసుకునే కూలీలు, రైతులు రాకపోకలకు అడ్డంకి లేకుండా చూడాలని కోరారు. రైల్వే పరిసర ప్రాంతాల నల్లపాడు, చల్లావారిపాలెం, తురకపాలెం, వెంగలయపాలెం గ్రామాల ప్రజలకు అనుమతి ఇవ్వాలని కోరారు. ఈ అంశాల పై రైల్వే డి ఆర్ ఎం సానుకూలంగా స్పందించి స్థానిక ప్రజలు ఆధార్ కార్డు చూపించి అనుమతి తీసుకోవచ్చున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నుంచి కూడా తగిన భద్రతను ఇవ్వాలని ఎమ్మెల్యేను కోరినారు. రైల్వే వారికి తప్పకుండా సహకరిస్తామనీ తెలిపారు. ఈ సమావేశంలో టీడీపీ జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కల్లూరి శ్రీనివాసరావు, తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ షుకూర్, నల్లపాడు డివిజన్ పార్టీ అధ్యక్షులు గుంటూరు ప్రఖ్యాత్, క్లస్టర్ 3 ఇంచార్జి కల్లూరి అవినాష్, తురకపాలెం పార్టీ అధ్యక్షులు పొన్నగంటి శంకర్ గారు, పొన్నగంటి శ్రీను,గుంటూరు రూరల్ ఐటీడీపీ అధ్యక్షులు గుంటుపల్లి కుమారస్వామి,బత్తుల నాగ రామయ్య, అక్కినేడి మల్లికార్జున, గోవింద్ మరియు వివిధ గ్రామ నాయకులు, రైల్వే అధికారాలు పాల్గొన్నారు.

## 22, 23 తేదీల్లో కె.బి.ఎన్‌లో కోడ్ స్పార్క్ 2025 నేషనల్ లెవల్ హ్యాకథాన్

### 300కు పైగా బృందాల ప్రాతినిధ్యం




**విజయవాడ, ఆగస్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

రేపటితరం ఆవిష్కర్తలైన యువతను ప్రోత్సహించటం, యువ పారిశ్రామికవేత్తలకు వెన్నుదన్నుగా నిలవటం అనే లక్ష్యాలతో తమ కళాశాలలో 22, 23 తేదీల్లో నేషనల్ లెవల్ కోడింగ్ హ్యాకథాన్ నిర్వహించనున్నట్లు కె.బి.ఎన్. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ టి.శ్రీనివాసు చెప్పారు. గురువారం కళాశాలలో జరిగిన కార్యక్రమంలో కోడ్ స్పార్క్ 2025 పోస్టర్ ను శ్రీనివాస్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువతలోని ఆలోచనల్ని ఆచరణలోకి తీసుకువచ్చి, వారిని పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దటానికి కోడ్ స్పార్క్ అండగా నిలుస్తుందన్నారు. దేశంలోని ఉన్నత ఆలోచనల్ని ఒకేవేదికమీదకు తీసుకువచ్చేందుకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ కృత్రిమ మేథస్సు, మెషిన్ లెర్నింగ్, సైబర్ సెక్యూరిటీ అండ్ ప్రైవసీ, వెబ్ అండ్ యాప్ డవలప్మెంట్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , బ్లాక్ చెయిన్ అండ్ ఫిన్ టెక్, డేటా సైన్స్ అండ్ అనలిటిక్స్, క్వాంటమ్ క్రిప్టోగ్రఫీ, ఓపెన్ ఇన్నోవేషన్ రంగాల్లో హ్యాకథాన్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయం, ఆరోగ్య రంగం, కృత్రిమ మేథస్సు, స్మార్ట్ క్యాంపస్ ఆటో మేషన్ తదితర సమస్యలకు వినూత్న పరిష్కారాలు అందించేదిశగా పోటీదారులు తమ ప్రాజెక్ట్ లను తయారుచేయాల్సి ఉంటుందన్నారు. విజేతలకు లక్ష నగదు బహుమతి, బ్రాండెడ్ ల్యాప్ ట్యాప్ లు, ట్యాబ్ లతో పాటు సోషల్ ఇంపాక్ట్ అవార్డ్, ఉమెన్ ఇన్ టెక్ అవార్డ్, యంగ్ కోడర్స్ అవార్డులను అందిస్తామన్నారు. ఇప్పటికి దేశవ్యాప్తంగా 310 టీమ్ లు రిజిస్ట్రేషన్ చేసుకున్నాయని, 1000 మందికి పైగా ప్రతినిధులు హాజరవుతారని చెప్పారు. ప్రతినిధులందరికీ అన్ని రకాల వసతి సౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. కంప్యూటర్స్ విభాగాధిపతి రవీంద్ర, వైస్ ప్రిన్సిపాల్స్ పి.ఎల్.రమేష్, డాక్టర్ ఎం.వేంకటేశ్వరరావు పాల్గొన్నారు.

## డా. కొల్లూరి కి మరో అరుదైన గౌరవం

### భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి జవహర్ లాల్ నెహ్రూ జాతీయ స్మారక పురస్కారం అవార్డ్ కు ఎంపిక



**పెడన, ఆగస్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

కృష్ణాజిల్లా పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి (ఆప్స్) వ్యవస్థాపకులు, సమాజ సేవకులు, ప్రజా సేవకులు గౌరవ డాక్టరేట్ అవార్డు గ్రహీత డా. కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు చేస్తున్న నిస్వార్థ సేవలకు అత్యున్నత గౌరవ పురస్కారం లభించింది. విశాఖపట్టణానికి చెందిన ప్రతిభ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ 25వ వార్షికోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ఒరిస్సా రాష్ట్రాలలో వివిధ రంగాలలో ప్రతిభావంతులను గుర్తించి అవార్డులకు ఎంపిక చేశారు. దీనిలో భాగంగా ప్రతిభ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక కార్యదర్శి అడవి రాజు సేవా రంగంలో డా. కొల్లూరి ని భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జాతీయ స్మారక పురస్కారం ప్రతిష్టాత్మక అవార్డ్ కు ఎంపిక చేయడం జరిగింది. విశాఖపట్టణానికి చెందిన ప్రతిభ స్పోర్ట్స్ అండ్ కల్చరల్ అసోసియేషన్ సంస్థ వారు ఆగస్టు 31న విశాఖపట్నం జిల్లా పౌర గ్రంథాలయంలో నిర్వహించు అవార్డుల ప్రధానోత్సవ కార్యక్రమంలో డా. కొల్లూరి భారతదేశ ప్రథమ ప్రధానమంత్రి పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జాతీయ స్మారక పురస్కారం ప్రతిష్టాత్మక అవార్డ్ అందుకోనున్నారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఆర్యవైశ్య మహాసభ కృష్ణాజిల్లా ఆర్యవైశ్య సంఘం పెడన మండల ఆర్యవైశ్య సంఘం పెడన పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్యవైశ్య యువజన సంఘం శ్రీ వాసవి మహిళా మండలి కేసిజిఎఫ్ వాసవి క్లబ్ పొట్టి శ్రీరాములు పెడన తదితర స్వచ్ఛంద సేవా ప్రతినిధులతో పాటు పట్టణ పుర ప్రముఖులు పలువురు డా. కొల్లూరి కి అభినందనలు తెలియజేశారు.

## రైతులకు నడకదారి ఏర్పాటు చేసిన లంక లితీష్



**మైలవరం, ఆగస్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

మైలవరం లోని నారాయణ నగర్ నందు వాగుజాలకు ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్ సూచనల మేరకు గురువారం తెలుగు యువత అధ్యక్షుడు లంక లితీష్ ఆధ్వర్యంలో టూ వీలర్స్, రైతులు పొలంలోకి వెళ్ళుటకు వచ్చుటకు వీలుగా నడకదారి ఏర్పాటు చేశారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు నారాయణ నగర్ లోని వాగజాలు కొట్టుకుపోవడంతో అనునిత్యం పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బందులు చూసి నడక దారి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా రైతులు వ్యవసాయానికి పొలాల్లోకి వెళ్లాలన్నా,రావాలన్నా ఈ దారిలోనే నడిచేది కాబట్టి శాశ్వత మార్గంగా ట్రాక్టర్లు నడుచుటకు వీలుగా వంతెన ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కీ విన్నవించుకున్నారు.

# యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి

- పరీక్షకు హాజరు కానున్న 106 మంది అభ్యర్థులు
- కలెక్టర్ డా.జి. లక్ష్మీశ




**విజయవాడ, ఆగస్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ కమీషన్ (యుపిఎస్సీ) సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు చేసిన ఏర్పాట్లను పరిశీలించాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. యుపి ఎస్సీ సివిల్ సర్వీసెస్ మెయిన్స్ పరీక్షలకు చేసిన తుది ఏర్పాట్లపై గురువారం జిల్లా కలెక్టర్ డా.జి. లక్ష్మీశ నగరంలోని కలెక్టరేట్ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ల్కెజనింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ల్కెజనింగ్ ఆఫీసర్లు, వెన్యూ సూపర్ వైజర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సి మెయిన్స్ పరీక్షలను నగరంలోని లబ్బీపేట రెడ్ సర్కిల్ లోని బిషప్ అజరయ్య బాలికల కళాశాల పరీక్ష కేంద్రంలో ఈనెల 22,23,24 తేదీలు మరియు 30,31 తేదీలలో ఐదురోజుల పాటు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ పరీక్షలకు 106 మంది అభ్యర్థులు హాజరు కానున్నారన్నారు. ఈనెల 22వ తేదీ శుక్రవారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, పేపర్-1 ఎస్సే పరీక్షను, 23వ తేది శనివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -2లో జనరల్ స్టడీస్-1, 23వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్ -3లో జనరల్ స్టడీస్ -2, 24వ తేదీ ఆదివారం ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -4లో జనరల్ స్టడీస్-3, 24వ తేదీ మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా. 5:30 గంటల వరకు పేపర్-4 లో జనరల్ స్టడీస్ -4, తిరిగి 30వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్-ఏలో ఇండియన్ లాంగ్వేజ్, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్ -బి ఇంగ్లీష్, 31వ తేదీ ఉదయం 9:00 గంటల నుండి మధ్యాహ్నం 12:00 గంటల వరకు పేపర్ -6లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-1, మధ్యాహ్నం 2:30 గంటల నుండి సా.5:30 గంటల వరకు పేపర్-7లో ఆప్షనల్ సబ్జెక్ట్ పేపర్-2 పరీక్షలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పై పరీక్షల నిర్వహణకు 11 మంది ఇన్విజిలేటర్లను నియామించామన్నారు. ఆరుగురు విభిన్న ప్రతిభావంతులు పరీక్షలు రాసేందుకు అదే కళాశాల (బిషప్ అజరయ్య బాలికల జూనియర్ కళాశాల) పరీక్ష కేంద్రంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు ఇద్దరు వెన్యూ సూపర్వైజర్లు, ఇద్దరు అసిస్టెంట్ సూపర్వైజర్లను నియమించడం జరిగిందన్నారు. పరీక్ష కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు కల్పించాలని, ముఖ్యంగా త్రాగునీరు, అవసరమైన మందులతో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన పరీక్ష కేంద్రం పేరు అభ్యర్థి వ్రాసే పరీక్ష కేంద్రం ఒకే విధంగా ఉండేలా జాగ్రత్త వహించాలన్నారు. అభ్యర్థుల హాల్ టిక్కెట్లలో నమోదు చేసిన విధంగా ఎటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు పరీక్ష కేంద్రంలోకి అను మతించకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. పరీక్ష కేంద్రం వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని, విద్యుత్ కు ఎటువంటి అంతరాయం లేకుండా ఏర్పాటు చేయాలని ట్రాన్స్ కో అధికారులను ఆదేశించారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాలకు సకాలంలో చేరుకునే విధంగా ఏపీఎస్ ఆర్టీసీ ఆ రూట్‌లో బస్సులను నడిపే విధంగా చర్యలు తీసుకోవాలని రవాణా శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్ష నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా పర్యవేక్షించేందుకు కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్. ఇల క్కియ, యుపిఎస్సి డిప్యూటీ సెక్రటరీ, ఇన్‌స్పెక్టింగ్ ఆఫీసర్ సునీల్‌కుమార్ అగర్వాల్, డిఆర్‌వో ఎం.లక్ష్మీ నరసింహం, ఆర్డీఓ కె. చైతన్య, బిషప్ అజరయ్య బాలికల కళాశాల ప్రిన్సిపల్ కె.సంధ్య, వైస్ ప్రిన్సిపల్ వి. సునీత, ల్కెజన్ అధికారులు బి.రామకృష్ణ నాయక్, సి. లక్ష్మీ నారాయణరెడ్డి, సంబంధిత అధికారులు ఉన్నారు.



## రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులే లక్ష్యంగా విశాఖలో నవంబర్ 14,15 తేదీలో పార్ట్ నర్ షిప్ సమ్మిట్

### వెల్లడించిన మంత్రివర్గ ఉప సంఘం సభ్యులు మంత్రులు పి.నారాయణ, కందుల దుర్గేష్, టీజీ భరత్

**అమరావతి, ఆగస్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

రాష్ట్రానికి పరిశ్రమలు, పెట్టుబడులే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ క్రమంలో విశాఖలో నవంబర 14,15 తేదీల్లో పార్ట్ నర్ షిప్ సమ్మిట్ నిర్వహించాలని నిర్ణయించిన నేపథ్యంలో గురువారం మంగళగిరిలోని ఏపీఐఐసీ కార్యాలయంలో సంబంధిత మంత్రివర్గ ఉప సంఘం భేటీ అయింది. అందులో భాగంగా సబ్ కమిటీ లో సభ్యులుగా ఉన్న మంత్రులు టీజీ భరత్, కందుల దుర్గేష్, నారాయణలు, అధికారులు భేటీ అయి సమ్మిట్ ఏర్పాట్లపై చర్చించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామిక అభివృద్ధిని వేగవంతం చేసేందుకు, పెట్టుబడులు ఆకర్షించేందుకు ఇప్పటికే విధానాలు రూపొందించిన ప్రభుత్వం పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ద్వారా ఏపీని పారిశ్రామిక హబ్ గా తీర్చిదిద్దాలని భావిస్తోందని సబ్ కమిటీ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పార్ట్ నర్ షిప్ సమ్మిట్ ద్వారా పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని భావిస్తున్నామని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పారిశ్రామిక ప్రగతి పరుగులు పెట్టిందని వెల్లడించారు.

## యల్.బి.ఆర్.సి.ఈ లో అమరావతి క్వాంటమ్ వ్యాలీ హ్యాకథాన్-2025




**మైలవరం, ఆగష్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

అమరావతి క్వాంటం వ్యాలీ హ్యాకథాన్ 2025 అనేది విద్యార్థుల ఆధ్వర్యంలో జరిగే వినూత్న ఆవిష్కరణలకు బలమిచ్చే, దేశవ్యాప్తంగా తొలిసారిగా చేపట్టిన ప్రముఖ కార్యక్రమం. ఇది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఆధ్వర్యంలో ఆన్ లైన్ లో నిర్వహించారు. ఈ హ్యాకథాన్ ద్వారా అమరావతిని రాబోయే తరాల డీప్-టెక్ పరిష్కారాల కేంద్రంగా రూపొందించాలన్న దిశగా ముందడుగు పడుతోంది. ఈ కార్యక్రమం యొక్క లక్ష్యం క్వాంటమ్ సాంకేతికత ప్రాధాన్యం గురించి విద్యార్థులు, అధ్యాపకులు మరయు సమాజానికి అవగాహన కల్పించడం . భవిష్యత్తు తరాలకు అభ్యాసం, పరిశోధన, ఆవిష్కరణలలో ముందడుగు వేయంచే లక్ష్యంతో ఎల్ బి ఆర్ సి ఇ క్వాంటమ్ సైన్స్ & టెక్నాలజీ రంగంలో తన కృతనిశ్చయాన్ని మరోసారి చాటి చెప్పింది . రక్షణ, లాజిస్టిక్స్, డ్రగ్ డిస్కవరీ, వ్యవసాయం, ఫైనాన్స్ వంటి ముఖ్య రంగాలలో మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు, పబ్లిక్ సెక్టార్ సంస్థలు, ప్రముఖ టెక్ కంపెనీలు, ఎన్ జి ఓ లు అందించే అసలైన సవాళ్లకు విద్యార్థులు పరిష్కారాలను రూపొందించగలగేలా ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె అప్పారావు తెలిపారు. యువత సృజనాత్మకతను క్వాంటం ఆధారిత సమస్యల పరిష్కారాల వైపు దారి మళ్లించడం మరియు కళాశాలల స్థాయిలో ఇన్నొవేషన్ సెల్స్ మరియు హ్యాకథాన్ల కు ప్రోత్సాహం ఇన్నోవేట్ ఆంధ్రప్రదేశ్ మరియు స్టార్టప్ ఇండియా ఉద్యమాలకు నూతన మేధస్సును అందించడం ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం మరియు డి ఎస్ టీ, ఐబీఎం, టీసీస్, గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి ప్రముఖ సంస్థల మద్దతుతో, ఏ క్యూ వి హెచ్2025 యువ ప్రతిభను ప్రోత్సహించే వేదికగా మారుతోంది . ఈ ఆన్లైన్ బూట్ క్యాంపులో లకిరెడ్డి బాలిరెడ్డి కళాశాల ఆఫ్ ఇంజ నీరింగ్ కి చెందిన 30జట్లలలో 180మంది విద్యార్థులు మరియు 13మంది అధ్యా పకులు, ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ జాతీయ స్థాయి బూట్ క్యాంపులో దేశ వ్యా ప్తంగా ఉన్న ప్రముఖ కళాశాలల నంచి20,000 మందికి విద్యార్థులు పాల్గొనట్లు తెలిపారు.

# ప్రకృతికి నచ్చేలా.. గణపతి మెచ్చేలా..

- ఈనెల 26న మట్టి ప్రతిమల తయారీలోప్రపంచ రికార్డుకు సన్నద్ధం
- పర్యావరణంపై జన జాగృతికి వినూత్న ప్రయత్నం
- ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లు భాగస్వామ్యం కావాలి
- ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ, ఆగస్టు 22(జర్నలిస్ట్‌ఫైల్):**

వినాయక చవితి ఉత్సవాల్లో కాలుష్యానికి చెక్ పెట్టి, పర్యావరణ హితంగా పండగలను జరుపుకునేలా ప్రజలను జాగృతం చేసేందుకు వినూత్న ఆలోచనలతో ముందుకెళ్తున్నామని.. ఈసారి మట్టి ప్రతిమల తయారీతో ప్రపంచ రికార్డు నెలకొల్పేందుకు కృషిచేస్తున్నట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ తెలిపారు. ఈ మేరకు కలెక్టర్ లక్ష్మీశ గురువారం కలెక్టరేట్‌లో వివరించారు. కృత్రిమ రంగులు, రసాయనాలు, థర్మోకోల్ వంటి వాటి వినియోగం వల్ల పర్యావరణానికి పెను ముప్పు ఏర్పడుతుందని.. భావితరాలకు ఆహ్లాద కరమైన వాతావరణాన్ని బహుమతిగా అందించాలంటే ప్రతిదాంట్లో పర్యావరణ హిత మార్గాలను అనుసరించాల్సిన అవసరముందన్నారు. యోగా ఔన్నత్యాన్ని చాటిచెప్పే క్రమంలో ప్రపంచ రికార్డు నెలకొల్పామని... ఇదేవిధంగా వినాయక చవితి ఉత్సవాల్లో మట్టి ప్రతిమలను పూజించి ప్రకృతి శోభతో ఆధ్యాత్మిక వాతావరణంలో పండగను జరుపుకునేలా ప్రోత్సహించేందుకు కాలుష్య నియంత్రణ మండలి, విజయవాడ నగరపాలక సంస్థ, జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రపంచ రికార్డుకు సిద్ధమవు తున్నట్లు తెలిపారు. ఈ నెల 26న ఒక నగరంలో అత్యధిక సంఖ్యలో మట్టి ప్రతిమలను తయారు చేసి ఈ రికార్డు నెలకొల్పనున్నట్లు వివరించారు. వివిధ పాఠశాలలతో పాటు ఇందిరాగాంధీ మునిసిపల్ మైదానంలో ఇందుకు ఏర్పాట్లు చేస్తున్నామని.. స్వచ్ఛంద సంస్థలు, అసోసియేషన్లను కూడా పెద్దఎత్తున భాగస్వాములను చేస్తున్నట్లు వివరించారు. ప్రజలు కూడా తమ ఇళ్ల వద్ద మట్టి వినాయకులను తయారుచేసి వాటి ఫొటోలను 91549 70454 నంబ రుకు వాట్సాప్ చేయాలని సూచించారు. ఈ నంబర్‌కు కాల్‌చేసి కార్యక్రమానికి సంబంధించిన వివరాలు కూడా తెలుసుకోవచ్చన్నారు. మెదడుకు పదును పెడుతూ కొందరు సృజనాత్మకంగా గణపతి ప్రతిమలు చేస్తున్నారని.. రకరకాల గింజలు, ఆకులు, కూరగాయలు వంటివాటిని ఉపయోగించి ప్రతిమలు తయారు చేస్తున్నారని.. ఇలాంటివి కూడా తయారుచేసి వాటి ఫొటోలను పంపాలని సూచించారు. మనతో పాటు మన భావితరాలకు మేలుచేసే ఇలాంటి కార్యక్రమాల్లో ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

# పార్లమెంటు నిరవధికంగా వాయిదా

## విపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ ఓంబిర్లా అసహనం

### ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును మూజువాణి ఓటుతో ఆమోదించిన రాజ్యసభ

### 14లో 12 బిల్లులను ఆమోదించిన లోక్‌సభ



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు నిరవధికంగా వాయిదా పడ్డాయి. ఈ సమావేశాల్లో ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తనపై అసహనం వ్యక్తం చేసిన స్పీకర్ ఓం బిర్లా, ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. గురువారం ఉదయం 11 గంటలకు సభ ప్రారంభం కాగానే ప్రతిపక్షాలు గందరగోళం సృష్టించాయి. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 12 గంటలకు వాయిదా వేశారు. ఆ తర్వాత కూడా పరిస్థితి మారకపోవడంతో నివధికంగా వాయిదా వేశారు. అటు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లును ఆమోదించిన తర్వాత రాజ్యసభ నిరవధికంగా వాయిదా పడింది. ప్రతిపక్ష ఎంపీల తీరుపై స్పీకర్ అసహనం లోక్‌సభ వర్షాకాల సమావేశాల ముగింపు సందర్భంగా నినాదాలు, తగువులు, ప్లకార్డులు ప్రదర్శించడం వంటివి పార్లమెంట్ గౌరవానికి విఘాతం కలిగిస్తున్నాయని స్పీకర్ ఓం బిర్లా విచారం వ్యక్తం చేశారు. సభ్యులంతా మర్యాద, శాంతి, గౌరవం పాటించాలని స్పీకర్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ప్రతిపక్ష ఎంపీల ప్రవర్తన పట్ల ఆయన అసహనం వ్యక్తం చేశారు. సభా కార్యకలాపాలకు పదే పదే అంతరాయం కలిగించారని విచారం వ్యక్తం చేశారు. దాదాపు నెల రోజులపాటు జరిగిన ఈ సమావేశాల్లో పెద్దగా చర్చ జరగలేదని, దీనిపై అందరూ ఆత్మపరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం మరోవైపు ఆన్‌లైన్ గేమింగ్ బిల్లుకు పార్లమెంటు ఆమోదం లభించింది. బుధవారం లోక్‌సభలో ఈ బిల్లు ఆమోదం పొందగా గురువారం రాజ్యసభలో ఆమోదం లభించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్ రాజ్యసభలో ప్రమోషన్ అండ్ రెగ్యులేషన్ ఆఫ్ ఆన్‌లైన్ గేమింగ్ బిల్లు2025ను ప్రవేశపెట్టారు. విపక్ష సభ్యుల నిరసనల మధ్య ఎటువంటి చర్చ జరగకుండానే మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించారు. ఈ బిల్లును రాష్ట్రపతి వద్దకు పంపనున్నారు. రాష్ట్రపతి ఆమోదం లభిస్తే బిల్లు చట్టరూపం దాల్చనుంది. కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం జూలై 21 నుంచి ప్రారంభమైన వర్షాకాల సమావేశాలు గురువారంతో ముగిశాయి. ఈ సమావేశాల్లో కేంద్రం ప్రవేశపెట్టిన 14 బిల్లుల్లో 12 బిల్లులకు లోకసభ ఆమోదం తెలిపింది. ఆపరేషన్ సింధూర్‌పై అత్యధికంగా 37 గంటలపాటు జూలై 28, 29 తేదీల్లో ప్రత్యేక చర్చ నడిచింది. ఆగస్టు 18న భారత అంతరిక్ష కార్యక్రమ విజయాలపై కూడా ప్రత్యేక చర్చ మొదలైనా ప్రతిపక్ష ఎంపీల నిరసనల కారణంగా చర్చ పూర్తికాలేదు. ఈ సమావేశాల్లో చర్చించాల్సిన జాబితాలో 419 ప్రశ్నలు ఉన్నా, కేవలం 55 ప్రశ్నలపై మాత్రమే చర్చ జరిగింది. బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై చర్చ చేపట్టాలంటూ ప్రతిపక్షాలు సభ మొదలైన నాటి నుంచి రోజూ కార్యకలాపాలకు అంతరాయం కలిగించాయి. మరోవైపు ప్రతిపక్షాల నిరసనల మధ్యే కేంద్రం 14 బిల్లులను సభలో ప్రవేశపెట్టగా అందులో 12 బిల్లులకు ఆమోదం తెలిపింది. గోవా అసెంబ్లీ నియోజకవర్గాల్లో షెడ్యూల్డ్ తెగల ప్రాతినిధ్యం పునర్వ్యవస్థీకరణ బిల్లు 2025. మర్చంట్ షిప్పింగ్ బిల్లు 2025. మణిపుర్ వస్తువులు, సేవల పన్ను (సవరణ) బిల్లు 2025. మణిపుర్ కేటాయింపుల (నం.2) బిల్లు, 2025. జాతీయ క్రీడా పాలన బిల్లు 2025. జాతీయ డోపింగ్ నిరోధక (సవరణ) బిల్లు 2025. ఆదాయపు పన్ను బిల్లు 2025. పన్ను చట్టాలు (సవరణ) బిల్లు 2025. ఇండియన్ పోర్ట్స్ బిల్ 2025. గనులు, ఖనిజాలు (అభివృద్ధి, నియంత్రణ) సవరణ బిల్లు 2025. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (సవరణ) బిల్లు 2025. ఆన్‌లైన్ గేమింగ్ ప్రమోషన్, నియంత్రణ బిల్లు 2025.

# ట్రంప్ శాంతి చర్చల వేళ..

## - ఉక్రెయిన్‌పై మళ్లీ విరుచుకుపడిన రష్యా

## - 574 డ్రోన్లతో భారీ దాడి



**కీవ్, ఆగస్టు 22:** రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం ముగించేందుకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్రంగా ప్రయత్నిస్తు న్నారు. దీనిపై ఇరు దేశాల అధినేతలతో భేటీ అయి చర్చలు కూడా జరిపారు. ఈ క్రమంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. దాదాపు 500కు పైగా డ్రోన్లతో రష్యా విరుచుకుపడిందని కీవ్ ఆరోపించింది. ఉక్రెయిన్ వైమానిక దళం ఈ మేరకు గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. తమ దేశంలోని పశ్చిమ ప్రాంతాలు లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు తెలిపింది. 574 డ్రోన్లు, 40 క్షిపణులు తమవైపు దూసుకువచ్చాయని వెల్లడించింది. రష్యా చేసిన వైమానిక దాడుల్లో ఈ యేడాది ఇదే అతిపెద్దదని పేర్కొంది. ఈ దాడుల్లో ఒకరు ప్రాణాలు కోల్పోగా.. 15 మంది గాయపడ్డారని స్థానిక అధికారులు తెలిపారు. కాగా.. పశ్చిమ ఉక్రెయిన్‌లోని ప్రధాన అమెరికన్ ఎలక్ట్రానిక్స్ తయారీ సంస్థపై రష్యా దాడి చేసిందని ఆ దేశ విదేశాంగమంత్రి ఆండ్రీ సిబిహా పేర్కొన్నారు. అయితే, దాడికి సంబంధించి ఆయన ఎలాంటి వివరాలు వెల్లడించలేదు. సుమారు నాలుగేళ్లుగా రష్యా-ఉక్రెయిన్‌ల మధ్య యుద్ధం కొనసాగుతోంది. దీని ముగింపునకు ఇటీవల కీలక అడుగులు పడ్డాయి. అలాస్కా వేదికగా రష్యా అధ్యక్షుడు పుతిన్‌తో ట్రంప్ భేటీ అయి కీవ్‌లో శాంతి నెలకొల్పడంపై చర్చించారు. ఆ చర్చల్లో ఎలాంటి ఒప్పందం జరగనప్పటికీ.. అవి సానుకూలంగా జరిగాయని ఇరువురు నేతలు ప్రకటించారు. ఈ క్రమంలో వాషింగ్టన్‌లో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీతోపాటు యూరోపియన్ నేతలతో సమావేశమయ్యారు. ఉక్రెయిన్‌తోపాటు ఐరోపాకూ అమెరికా మధ్య త్రైపాక్షిక భేటీ ఏర్పాటు చేస్తానని ట్రంప్ చెప్పారు. ఇది ఎప్పుడు, ఎక్కడ ఉంటుందనే దానిపై ఇప్పటివరకు ఎలాంటి స్పష్టత లేదు. ఈ నేపథ్యంలో రష్యా దాడులు చేయడం గమనార్హం.



## నటి ఆరోపణలతో కేరళ యూత్ కాంగ్రెస్ చీఫ్ రాహుల్ మామకుటత్తిల్ పదవికి రాజీనామా!

**తిరువనంతపురం, ఆగస్టు 22:** కేరళ కాంగ్రెస్‌లో ఓ నటి ఆరోపణలు కలకలం రేపాయి. దీంతో ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు రాహుల్ మామకుటత్తిల్ తన పదవికి రాజీ నామా చేశారు. ఆయన పాలక్కాడ్ నియోజక వర్గానికి ఎమ్మెల్యేగానూ ఉన్నారు. అదూర్‌లోని తన నివాసంలో మీడియాతో మాట్లాడుతూ తన రాజీనామాను ప్రకటించారు. తనపై వచ్చిన ఆరోపణలను తోసిపుచ్చారు. ఓ ప్రముఖ పార్టీకి చెందిన యువనేత తనతో అనుచితంగా వ్యవహరిస్తున్నాడని, మూడేళ్లుగా వేధిస్తు న్నారంటూ రీని జార్జ్ అనే నటి ఓ ఇంట ర్వ్యూలో ఆరోపించారు. ఈ విషయాన్ని పలు మార్లు ఆ పార్టీ సీనియర్ల దృష్టికి తీసుకెళ్లినా ప్రయోజనం లేకపోయిందని వాపోయారు. రాహుల్ పేరును ఆమె నేరుగా ప్రస్తావించ నప్పటికీ బిజెపి, సిపిఎం శ్రేణులు ఆయన ప్రమేయం ఉందని ఆరోపిస్తున్నాయి. రాజీ నామా చేయాలని నిరసనలు చేపడుతున్నాయి. ఈ వ్యవహారంపై పార్టీలో అంతర్గత విచారణ చేపట్టినట్లు, దోషులు తప్పించుకోలేరని కాంగ్రెస్ సీనియర్ నేత విడి సతీశన్ ప్రకటించారు. ఈ పరిణామాల నడుమే యూత్‌కాంగ్రెస్ అధ్యక్ష పదవికి రాహుల్ రాజీనామా ప్రకటించారు. 'నాపై వచ్చిన ఆరోపణల విషయంలో పార్టీ పెద్ద లతో మాట్లాడాను వారెవరూ నన్ను రాజీనామా చేయాలనిడిమాండ్ చేయలేదు. ఆ నటి నా స్నేహితురాలు. ఆమె ఆరోపణలు చేసిన వ్యక్తి నేను కాదని నమ్ముతున్నాను. నేను ఎటువంటి చట్టవిరుద్ధమైన చర్యలకు పాల్పడలేదు' అని పేర్కొన్నాను.

## చైనా సమీపంలో ఉత్తర కొరియా క్షిపణి స్థావరం

**ప్యాంగ్‌యాంగ్, ఆగస్టు 22:** ప్రపంచ వ్యాప్తంగా ఉద్రిక్తతలు నెలకొంటున్న సమయంలో తమ అణ్వాయుధ శక్తిని విస్తృతం చేయడానికి ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ పలు చర్యలు తీసుకుంటున్నారు. తాజాగా ఉత్తర కొరియా ఆయుధ సంపత్తికి సంబంధించిన మరో విషయం వెలుగులోకి వచ్చింది. కిమ్ సేనలు చైనా సమీపంలోని తమ రహస్య స్థావ రంలో దీర్ఘశ్రేణి క్షిపణులు, అధునాత ఆయుధా లను మోహరించినట్లు పలు నివేదికలు ఉన్నట్లు తెలుస్తోంది. చైనా సరిహద్దు నుంచి 27 కి.మీ. దూరంలో ఉన్న సిన్‌పుంగ్‌లోని స్థావరంలో అణ్వాయుధ సామర్థ్యంగల ఆరునుంచి తొమ్మిది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు, వాటి మొబైల్ లాంచర్‌లతో ఉత్తర కొరియా ఓ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు నివేదికలు పేర్కొన్నాయి. దీనిద్వారా కిమ్ ప్రభుత్వం తమ సైనిక, అణుసామర్థ్యాలను వేగంగా మరింత విస్తరిం చుకోవడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పాయి. ప్రస్తుతం అంచనాల ప్రకారం.. సంక్షోభం లేదా యుద్ధసమయాల్లో, ఈ లాంచర్లు, క్షిపణులను రహస్య స్థావరం నుంచి తరలించి ప్రత్యేక వార్‌హెడ్ నిల్వ, రవాణా యూనిట్లలో చేర్చే అవకాశం ఉంది. అయితే ఇలాంటి ప్రమాదకర ఆయుధాలతో తూర్పు ఆసియా, అమెరికాకు ముప్పు పొంచి ఉందని నిపుణులు పేర్కొంటున్నారు.

ఇటీవల అమెరికా, దక్షిణకొరియా చేపట్టిన సైనిక విన్యాసాలను ఉత్తర కొరియా నియంత కిమ్ జోంగ్ ఉన్ వ్యతిరేకించిన విషయం తెలిసిందే. ప్రత్యర్థుల సైనిక కసరత్తులు శత్రుత్వాన్ని ప్రదర్శిస్తున్నాయని, యుద్ధాన్ని ప్రేరేపించేలా ఉన్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అవి మునుపటికంటే ఎక్కువ ఉద్రిక్తతలు పెంచేవిగా ఉన్నాయని, వాటికి దీటుగా ప్రతి స్పందించేందుకు తమ అణ్వాయుధ దళాన్ని విస్తృతం చేస్తానని వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో రహస్య స్థావరం గురించి వార్తలు బయటకు రావడంతో ప్రాధాన్యం సంతరించు కుంది.

# భావజాల శత్రువు బిజెపి.. రాజకీయ విరోధి డిఎంకె

## మదురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తా: టివికె అధ్యక్షుడు విజయ్



**చెన్నై, ఆగస్టు 22:** తమ భావజాల శత్రువు బిజెపి.. రాజకీయ విరోధి డిఎంకె అని టివికె అధ్యక్షుడు, నటుడు విజయ్ పేర్కొన్నారు. వచ్చే తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో డిఎంకెకు, తమ పార్టీ టివికెకు మధ్యే ప్రధాన పోటీ ఉంటుందన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి తలుపు తడతామన్నారు. అసెంబ్లీ ఎన్నికకల సన్నాహాలను ఉద్ధృతం చేసిన ఆయన.. మదురైలో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఈ మేరకు ప్రసంగించారు. తనను ఎంత విమర్శిస్తే అంత ఎడుగుతానని వ్యాఖ్యా నించారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో విప్లవం సృష్టిస్తామన్నారు. తాను మదురై ఈస్ట్ నుంచి పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు. 'కులం కాదు.. మతం కాదు.. తమిళుడికే ప్రాధాన్యం ఇస్తాం. బిజెపితో పొత్తు ప్రసక్తే లేదు. మనుగడ కోసమే ఇతర పార్టీ పొత్తు పెట్టుకుంటున్నాయి. ఆరెస్సెస్ ముందు మనం ఎందుకు తలవంచాలి? తమిళ అస్తిత్వాన్ని ప్రతిపక్షాలు తగ్గిస్తున్నాయి. మీరు కచ్చతీవు దీవులను తీసుకురాగలరా? అని ప్రధానిని ప్రశ్నించారు. బిజెపి తన సైద్ధాంతిక శత్రువని..డిఎంకె రాజకీయ ప్రత్యర్థి అని విజయ్ స్పష్టం చేశారు. టివికె తక్షణ రాజకీయ లాభం కోసం స్థాపించలేదని.. ప్రజల దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పోరాడుతుందన్నారు. టివికె చీఫ్ తన ప్రసంగంలో సామాజిక సమస్యలను ప్రస్తావించారు. మహిళలు, పిల్లలు, వృద్ధుల భద్రతే తమ పార్టీ తొలి ప్రాధాన్యమని.. రైతులు, యువత, లింగమార్పిడి సమాజం, నిస్సహాయ వృద్ధులు, శారీరకంగా బలహీనంగా ఉన్నవారికి ప్రత్యేక మద్దతు ఇచ్చే ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. తమ పార్టీ క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి కట్టుబడి ఉందని విజయ్ అన్నారు. విజయ్ తన ప్రసంగాన్ని 'సింహం ఎప్పుడూ వినోదం కోసం బయటకు రాదు.. వేటాడేందుకు బయటకు వస్తుంది' అంటూ తన ప్రసంగాన్ని ముగించారు. టివికె కేవలం రాజకీయాల కోసం కాదని.. ప్రజల కోసం నిర్ణయాత్మక చర్యలు తీసుకుంటుందని విజయ్ సందేశమిచ్చారు. 2024 ఫిబ్రవరిలో టివికెను స్థాపించినప్పటి నుంచి భారీ సభను నిర్వ హించడం ఇది రెండోసారి. గతేడాది విల్లుపురం జిల్లాలో విక్రవందిలో తొలి సభ నిర్వహించారు.

# బైక్ టాక్సీ లగ్జరీ కాదు.. అవసరం: కర్ణాటక హైకోర్టు



**బెంగళూరు, ఆగస్టు 22:** రాష్ట్రం ప్రభుత్వం బైక్ టాక్సీలపై నిషేధం విధించడాన్ని కర్ణాటక హైకోర్టు తప్పుబట్టింది. బైక్‌టాక్సీ లగ్జరీ కాదని నగర ప్రజలకు అది అవసరమని హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి విభు బఖ్రు నేతృత్వంలోని బెంచ్ పేర్కొంది. మధ్యతరగతి ప్రజలకు బైక్‌టీక్సీలు ఎంతో ఉపయోకరమైనవి. దేశంలోని దాదాపు 13 రాష్ట్రాల్లో ఈ సౌకర్యం అందుబాటులో ఉంది. మోటారు వాహనాల చట్టం బైక్‌టాక్సీలను నిషేధిస్తుందనే రాష్ట్ర ప్రభుత్వ వాదనను తోసిపుచ్చింది. బైక్ టాక్సీలపై నిషేధం విధించడంవల్ల వాటిపైనే ఆధారపడిన ఎన్నో కుటుంబాలు రోడ్డునపడతాయని, ప్రజల జీవనోపాధి హక్కును పూర్తిగా హరించే అధికారం ఎవరికీ ఉండదని ఆగ్రహం వ్యక్తంచేసింది. బైక్‌టాక్సీలను మినహాయించడానికి రాష్ట్రం ఉద్దేశపూర్వకంగా విధాన వైఖరిని తీసుకుందా అని కోర్టు ప్రశ్నించింది. బైక్‌టాక్సీ డ్రైవర్లపై ప్రస్తుతానికి ఎటువంటి బలవంతపు లేదా శిక్షాత్మక చర్యలు తీసుకోకుండా చూసుకోవాలని అడ్వకేట్ జనరల్‌కు న్యాయస్థానం ఆదేశించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 22కి వాయిదా వేస్తున్నట్లు పేర్కొంది. ఈ విషయంపై రాష్ట్ర ప్రభుత్వం నెల రోజుల్లో తన నిర్ణయాన్ని తెలియజేయాలని సూచించింది. కర్ణాటక హైకోర్టు వ్యాఖ్యలను తాము స్వాగతిస్తున్నట్లు బైక్ టాక్సీ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రకటించింది. చట్టబద్ధమైన, సురక్షిత కార్యకలాపాలను కొనసాగించడానికి తాము ప్రభుత్వంతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు పేర్కొంది.

# ఆస్పత్రి నుంచి నవీన్‌పట్నాయక్ డిశ్చార్జ

## బిజెడి చీఫ్ కృతజ్ఞతలు



**భువనేశ్వర్, ఆగస్టు 22:** ఒడిశా మాజీ ముఖ్యమంత్రి, బిజు జనతా దళ్ (బిజెడి) అధినేత నవీన్ పట్నాయక్ ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అయ్యారు. అస్వస్థత కారణంగా ఆస్పత్రిలో చేరిన ఆయన మూడు రోజుల అనంతరం బుధవారం సాయంత్రం డిశ్చార్జ్ అయ్యి ఇంటికి వెళ్లారు. ఈ సందర్భంగా తాను త్వరగా కోలుకోవాలంటూ ప్రార్థించిన ప్రతి ఒక్కరికీ బీజేడీ చీఫ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈనెల 17న ఆస్పత్రిలో చేరిన విషయం తెలిసిందే. శనివారం రాత్రి (ఆగస్టు 16) నవీన్ పట్నాయక్ అసౌకర్యానికి గురికావడంతో వైద్యులు ఆయన నివాసానికి వెళ్లి పరీక్షి ంచారు. అయితే, పరిస్థితి మెరుగుపడకపోవడంతో ఆదివారం మధ్యాహ్నం తర్వాత భువనేశ్వర్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేరారు. నవీన్ పట్నాయక్ డీహైడ్రేషన్‌తో బాధపడుతున్నట్లు ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. చికిత్సకు సహకరిస్తున్నారని, ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉన్నట్లు తెలిపాయి. ఇక మూడు రోజులు చికిత్స అనంతరం నిన్న సాయంత్రం నవీన్ పట్నాయక్ డిశ్చార్జ్ అయ్యారు. కొంతకాలంగా వయసు సంబంధిత ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన, ఇటీవలే ముంబైలో శస్త్రచికిత్స చేయించుకున్న విషయం తెలిసిందే. ఆర్థరైటిస్ సమస్య కారణంగా వెన్నెముకకు జూన్‌లో శస్త్రచికిత్స చేయించుకున్నారు. అయితే, రెండు నెలల్లోనే ఆయన అస్వస్థతకు గురికావడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సుదీర్ఘకాలం ఒడిశా రాజకీయాల్లో కీలక పాత్ర పోషించిన నవీన్ పట్నాయక్, వరుసగా ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసి రికార్డు సృష్టించారు. మార్చి 2000 నుంచి జూన్ 2024 వరకు ఆయన సీఎంగా బాధ్యతలు నిర్వర్తించారు. అయితే, 24 ఏళ్ల ఒడిశాకు సీఎంగా సేవలందించిన నవీన్ పట్నాయక్ దూకుడుకు బీజేపీ అడ్డుకట్టవేసింది. గతేడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బిజు జనతాదళ్ పార్టీ పరాజయం పాలైంది. దీంతో ఆ రాష్ట్రంలో బీజేపీ నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం కొలువుదీరింది.

## ఇపిఎఫ్ 'డెత్ రిలీఫ్' ఫండ్

# రూ. 15 లక్షలకు పెంపు

### నిబంధనలలో మార్పులు చేసిన భవిష్యనిధి సంస్థ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** ఇపిఎఫ్‌ఒ ఖాతాదారులకు గుడ్‌న్యూస్. సర్వీస్‌లో ఉన్నప్పుడు చనిపోతే ఇచ్చే ఎక్స్‌గ్రేషియాను ఇపిఎఫ్‌ఒ భారీగా పెంచింది. ప్రావిడెంట్ ఫండ్ అనేది ఉద్యోగులకు బంగారు నిధిలాంటిది. దేశంలో పనిచేసే దాదాపు ప్రతి ఉద్యోగికి పిఎఫ్ ఖాతా తప్పని సరిగా ఉంటుంది. పిఎఫ్‌కు సంబంధించి ఇపిఎఫ్‌ఒ ఎప్పటికప్పుడు మార్పులు తీసుకొస్తుం టుంది. తాజాగా ఇపిఎఫ్‌ఒ ఖాతాదారు లకు, వారి కుటుంబ సభ్యులకు గుడ్‌న్యూస్ చెప్పింది. పిఎఫ్ ఖాతాదారుడు మరణిస్తే అతని కుటుంబానికి లభించే డెత్ రిలీఫ్ ఫండ్‌నుభారీగా పెంచింది. గతంలో ఉన్న రూ.8.8 లక్షలనుంచి రూ. 15 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించింది. ఈ మొత్తాన్ని సిబ్బంది సంక్షేమ నిధి నుంచి ఇవ్వనున్నట్లు వెల్లడిం చింది. ఈ కొత్త నిబంధన 2025 ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి వచ్చినట్లు స్పష్టం చేసింది. అంటే ఎవరైనా ఉద్యోగి ఈ తేదీ తర్వాత మరణిస్తే, అతని కుటుంబానికి రూ. 8.8 లక్షలకు బదులుగా రూ. 15 లక్షలు వస్తాయి. సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీస్ నుంచి ఈ మార్పుకు ఆమోదం లభించింది. ఈ మేరకు ఆగస్టు 19న సర్క్యులర్ జారీ చేసింది.

**ఇపిఎఫ్‌ఒ సర్క్యులర్‌లో ఏముందంటే..**

'డెత్ రిలీఫ్ ఫండ్ కింద ఎక్స్‌గ్రేషియా మొత్తాన్ని రూ.8.80 లక్షలనుంచి రూ.15లక్షలకు పెంచడా నికి సెంట్రల్ ప్రావిడెంట్ ఫండ్ కమిషనర్/ ప్రెసిడెంట్, సెంట్రల్ స్టాఫ్ వెల్ఫేర్ కమిటీ, ఎంప్లాయిస్ ప్రావి డెంట్‌ఫండ్ ఆర్గనైజేషన్ ఆమోదం లభించింది. సెంట్రల్‌బోర్డ్‌లో మరణిం చిన ఉద్యోగి కుటుంబ సభ్యులకు (నామినీ లేదా చట్టపరమైన వారసులు) సిబ్బంది సంక్షేమ నిధి నుంచి రూ.15 లక్షల ఎక్స్ గ్రేషియాను చెల్లిం చాలి' అని ఇపిఎఫ్‌ఒ సర్క్యులర్‌లో పేర్కొంది. అలాగే ఇపిఎఫ్‌ఒ మరో గుడ్‌న్యూస్ కూడా చెప్పింది. 2026 ఏప్రిల్1నుంచి ఈ ఎక్స్‌గ్రే షియా ప్రతియేటా 5శాతం పెరుగుతుందని వెల్లడించింది. దీంతో మృతులకుటుంబాలకు అందించే ఆర్థిక సహాయం కాలక్రమేణా పెరుగుతుంది.

**2025లో ఇపిఎఫ్‌ఒలో ప్రధాన మార్పులు**

పీఎఫ్ ఖాతాదారుడు మరణించిన తర్వాత డబ్బు మైనర్ పిల్లలకు చెందాల్సి వస్తే, డెత్ క్లెయిమ్ ప్రక్రియను ఇప్పుడు మరింత సులభతరమైంది. ఇంతకుముందు గార్డియన్ షిప్ సర్టిఫికేట్ తప్పనిసరిగా సమర్పించాల్సి ఉండేది. దీంతో క్లెయిమ్ ప్రక్రియ ఆలస్యమయ్యేది. కానీ, ఇప్పుడు ఈ నిబంధనను తీసేశారు. ఈ మార్పుతో మైనర్ పిల్లలు డబ్బును త్వరగా పొందొచ్చు.

## రైళ్ల టాయిలెట్లలో నీళ్ల సమస్య..

### యేడాదిలో లక్ష ఫిర్యాదులు!

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారతీయ రైల్వేలో ప్రయాణికుల సమస్యలకు సంబంధించి భారీ స్థాయిలో ఫిర్యాదులు వెల్లువెత్తుతున్నట్లు తెలుస్తోంది. కేవలం ఒక ఏడాదికాలంలో టాయి లెట్‌లు, వాష్ బేసిన్‌లలో నీళ్లులేవని పేర్కొంటూ లక్ష ఫిర్యాదులు వచ్చినట్లు కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదిక వెల్లడించింది. ఇందుకు సంబంధించిన నివేదికను కాగ్ పార్లమెంటుకు అందించింది. సుదూరం ప్రయాణించే రైళ్లలో పరిశుభ్రతకు సంబంధించి 2018-19 నుంచి 2022-23 వరకు భారతీయ రైల్వే పనితీరుపై కాగ్ నివేదిక రూపొందించింది. ఇందులో భాగంగా కేవలం ఒక్క 2022-23ఏడాదిలోనే టాయిలెట్లు, వాష్‌బేసిన్‌లలో నీళ్లు లేవని 1,00,280 ఫిర్యాదులు వచ్చినట్లు గుర్తించింది. వీటిలో 33,937 కేసులను సకాలంలో పరిష్క రించినట్లు తెలిపింది. నిర్దేశిత స్టేషన్లలో నీరు నింపడంలో వైఫల్యం కారణంగానే ఈ సమస్య తలెత్తుతున్నట్లు కాగ్ తన నివేదికలో వెల్లడిం చింది. అయితే ఆన్‌బోర్డు హౌస్‌కీపింగ్ సర్వీ సులపై మాత్రం ప్రయాణికులు సంతృప్తితో ఉన్నట్లు తెలిపింది.

## నేపాల్ అభ్యంతరాన్ని తోసిపుచ్చిన భారత్

### చైనాతో సరిహద్దు వాణిజ్యం సబబేనన్న విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** భారత్-చైనా మధ్య సరి హద్దు వివాదాలు తగ్గించుకుంటున్న క్రమంలో తెరపైకి నేపాల్ వచ్చింది. లిపులేఖ్ కనుమ ద్వారా చైనాతో భారత్ సరిహద్దు వాణిజ్యాన్ని తిరిగి ప్రారంభించడంపై నేపాల్ అభ్యంతరం వ్యక్తంచేసింది. ఈ నేపథ్యంలో భారత విదేశాంగ మంత్రిత్వశాఖ నేపాల్ అభ్యంతరాలను తోసిపు చ్చింది. ఈ విషయంలో నేపాల్ వాదనలు అస మగ్రంగా ఉన్నాయని స్పష్టం చేసింది. భారత్-చైనా మధ్య సరిహద్దుల్లో ఘర్షణలను తగ్గించు కునేందుకు ఇరుదేశాలు చర్చలద్వారా ముందుకు సాగుతున్నాయి. ఈక్రమంలో హిమాలయ పర్వత ప్రాంతం ఉత్తరాఖండ్‌లోని లిపులేఖ్ ప్రాంతం మీదుగా వాణిజ్య సరిహద్దులను తిరిగి ప్రారంభించాలని నిర్ణయించుకున్నాయి. దీనిపై నేపాల్ అభ్యంతరం తెలిపింది. ఈ క్రమంలో నేపాల్ వ్యవహారంపై భారత విదేశాంగ శాఖ స్పందించింది. రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. లిపులేఖ్ కనుమ ద్వారా భారత్, చైనా మధ్య సరిహద్దు వాణిజ్యం 1954లో ప్రారంభమైంది. ఈ విషయంలో భారత్ వైఖరి స్పష్టంగా ఉంది. ప్రాదేశిక వాదనలను ఏకపక్షంగా విస్తరించడం సాధ్యం కాదు. వాణిజ్య మార్గంపై కఠ్మాండు ప్రాదేశిక వాదన అనుకూలమైనదికాదు. చారిత్రక వాస్తవాలు అధారంగా లేవు. కోవిడ్, ఇతర పరిణామాల కారణంగా వాణిజ్యానికి ఇటీవలి సంవత్సరాల్లో అంతరాయం కలిగింది.

# సంక్షిప్తంగా..

## అంతరిక్ష సమాచారం గగన్‌యాన్‌కు ఎంతో ఉపయోగం : శుభాంశు శుక్లా



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** అంతరిక్షయానం కోసం చాలా శిక్షణ తీసుకున్నట్లు భారత వ్యోమగామి కెప్టెన్ శుభాంశు శుక్లా తెలిపారు. ఢిల్లీలో ఆయన ఇస్రో చైర్మన్ వి.నారాయణన్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. అంతరిక్షంలో తన అనుభవాలను పంచుకున్నారు. 'ఇది దేశం మొత్తానికి చెందిన మిషన్. క్షేత్రస్థాయిలో నేర్చుకున్న దానికంటే అంతరిక్షంలో అనుభవం చాలా భిన్నంగా ఉంటుంది. అక్కడి నుంచి చూస్తే భూమి చాలా అద్భుతంగా కనిపించింది. యాక్సియ ం మిషన్ కోసం చాలా కష్టపడి పనిచేశాం. మన శాస్త్రవేత్తలు ఎంతో కష్టపడ్డారు. ఐఎస్ఎస్ నుంచి కొన్ని ఫొటోలో తీసుకొచ్చాం. ఏడాదిగా ఈ మిషన్ కోసం ఎంతో సమాచారం సేకరించాను. ఈ సమాచారం గగన్‌యాన్ మిషన్‌కు ఉపయోగపడుతుంది. ప్రతి భారతీయుడి కలను నెరవేర్చడం నాకు గర్వ కారణం' అని తెలిపారు. 'అంతరిక్షయానం కోసం శరీరాన్ని సిద్ధం చేసుకోవడం మరచిపోలేని అనుభవం. అంతరిక్షయానం ఎంతో జ్ఞానాన్ని ఇచ్చింది. ఈ మిషన్‌ను చేపట్టడంపై భారత ప్రభుత్వానికి, ఇస్రోకు, శాస్త్రవేత్తలకు కృతజ్ఞతలు' అని శుభాంశు తెలిపారు. ఇక డిసెంబర్‌లో తొలి గగన్‌యాన్ టెస్టు మిషన్‌ను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని ఇస్రో చీఫ్ వి.నారాయణన్ తెలిపారు.

## ఢిల్లీ సిఎం రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత



**న్యూఢిల్లీ, ఆగస్టు 22:** ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాపై జరిగిన దాడి ఘటనను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ ఘటనపై స్పందిస్తూ రేఖా గుప్తాకు జెడ్ కేటగిరీ భద్రత కల్పించాలని నిర్ణయించింది. ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేయడంతో ఈ రోజు ఉదయం సిఆర్పీఎఫ్ బలగాలు సిఎం నివాసానికి చేరుకున్నాయి. సిఎం భద్రత బాధ్యతలను ఢిల్లీ పోలీసుల నుంచి స్వీకరించాయి. సిఎం వ్యక్తిగత భద్రతతో పాటు సిఎం నివాసానికి, క్యాంపు కార్యాలయానికి 24 గంటలూ భద్రత కల్పించేందుకు అధికారులు అదనపు బలగాలను మోహరించారు. జెడ్ కేటగిరీ భద్రతలో 20 మందికి పైగా సిబ్బంది, స్పెషల్ గార్డులు, డ్రైవర్లు, ఎస్కార్ట్ వామనాలను ముఖ్యమంత్రి రేఖా గుప్తాకు సమకూర్చారు. కాగా, ఢిల్లీ సిఎంరేఖా గుప్తా 'జన్ సున్ వాయి' కార్యక్రమం నిర్వహిస్తుండగా ఆమెపై దాడి జరిగిన విషయం తెలిసిందే. తన సమస్యలు చెప్పుకోవడానికి వచ్చినట్లు నటించిన ఓ వ్యక్తి ఆమె చెంపపైకొట్టాడు. వెంటనే స్పందించిన సిఎం సెక్యూరిటీ సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకున్నారు. సిఎంను ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## నా పోరాటం మహిళల కోసమే: మలయాళ నటి రిని జార్జ్

**పాలక్కాడ్ (కేరళ), ఆగస్టు 22:** నా పోరాటం ఏ వ్యక్తిపైనా కాదు, నా పోరాటం మహిళల కోసమే అని కేరళ టివి జర్నలిస్ట్, సినీ నటి రిని ఆన్ జార్జ్ చెప్పారు. పాలక్కాడ్ కాంగ్రెస్ ఎమ్మెల్యే, యువ జన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు రాహుల్ మమ్‌కూటథిల్ తన పదవికి రాజీనామా చేసిన కొద్దిసేపటికి ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 'నాపోరాటం మహిళల కోసమే, ఏ వ్యక్తికి వ్యతిరే కంగా కాదు. మహిళలు ముందుకువచ్చినప్పుడు, సమాజం దానివెనుకఉన్న సత్యాన్ని గుర్తించి అర్థం చేసుకోవాలి. మొదట్లో, నేను మాట్లాడినప్పుడు, నన్ను కొంతమంది అవమానించారు. కానీ తరువాత చాలా మంది ఇతరులు కూడా ఫిర్యాదులతో ముందుకు రావడం ప్రారంభించారు.' అని రిని చెప్పారు.ఇది ఏ రాజకీయ పార్టీచే స్పాన్సర్ చేయబడలేదని కుండబద్దలు కొట్టిన రిని తన ఆరోపణల వెనక ఎలాంటి కుట్ర, ఇతరుల ప్రోద్బలం లేదన్న విషయాన్నిచెప్పకనే చెప్పారు. 'నేను ఏ వ్యక్తిని లేదా సంస్థను లక్ష్యంగా చేసుకోవడానికి ఇక్కడలేను. ఇది సమాజంలోని తప్పుడుధోరణులకు వ్యతిరేకంగా. ఒక రాజకీయ నాయకుడు ఎలా ఉండాలనే దాని గురించి నా ఆందోళన. ఇది ఒక వ్యక్తి గురించి కాదు. అలాంటి పరిస్థితులు తలెత్తినందుకు నేను ఎంతో బాధ పడ్డాను.' అని జార్జ్ తన ప్రకటనలో పేర్కొన్నారు. రిని జార్జ్ తన ప్రకటనలో ఇంకా ఏమన్నారంటే.. 'రాజీనామాలు వంటివి నైతిక ప్రాతిపదికన ఉండాలి. ఆ వ్యక్తిలో స్వతహాగా మంచి మార్పులు రావాలి. నేను ఇప్పటికీ అతన్ని మంచి స్నేహితుడిగా భావిస్తున్నాను. కానీ సమాజానికి మంచి చేయడానికి రాజకీయ నాయకులు అవసరం. దానిని వారు గుర్తుంచుకుని మెలగాలి. సన్మార్గంలో మెలగాలి' అని ఆమె అన్నారు.

## రాష్ట్రస్థాయిలో మెరిసిన నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):మంగళగిరిలోని నిర్మల ఫార్మసీ కళాశాల విద్యార్థులు తమ ప్రతిభతో మరోసారి విశేష గుర్తింపు తెచ్చుకున్నారు. ఇటీవల ఆగస్టు 21న విజయవాడలోని సిద్దార్థ ఫార్మసీ కళాశాలలో రాష్ట్రస్థాయిలో నిర్వహించిన SCOPS హ్యాక్తాన్ 2025 పోటీలలో పాల్గొని ప్రథమ బహుమతి సాధించారు.

ఫార్మసీ రంగంలో కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహించడం కోసం నిర్వహించిన ఈ రాష్ట్రస్థాయి హ్యాక్తాన్‌లో రాష్ట్రవ్యాప్తంగా వివిధ కళాశాలల నుండి మొత్తం 69 జట్లు పోటీపడగా, నిర్మల ఫార్మసీ కళాశాల బి.ఫార్మసీ తృతీయ సంవత్సరం విద్యార్థినులు లిజీ. షకీనా, వి. వెంకట సాయి పద్మినిలి తమ వినూత్న ఆలోచనలను "ఇన్ఫ్యుజన్ సేఫ్టీ సెన్సార్" అను అంశమును ప్రయోగాత్మకంగా చూపిస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ తో వివరించి లిప్రథమ బహుమతితో పాటు రూ.10,000 నగదు బహుమతిలి అందుకున్నారు అని, ఈ విద్యార్థులకు ఈ ప్రాజెక్ట్‌ను వివరించి మార్గదర్శకత్వం మరియు ప్రోత్సాహం చూపిన కళాశాల అధ్యాపకురాలు శ్రీమతి ఎం. శాంతి తెలియజేశారు. ఈ సందర్భంగా విజేత విద్యార్థినులు మాట్లాడుతూ –"వారు ప్రదర్శించిన ఈ ఆవిష్కరణ, మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్న రోగుల చికిత్సలో నే కాకుండా సాధారణ చికిత్సలో రోగులకు సెలైన్ బాటిల్స్ ద్వారా ఔషధాలను అందజేస్తున్న సమయాలలో కూడా వారు ప్రదర్శించిన అంశము ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందని . వారి ప్రాజెక్ట్ రూపకల్పనలో మార్గనిర్దేశనం చేసిన ఎం. శాంతి మేడమ్ గారికి, అదేవిదంగా ఎల్లప్పుడూ ప్రోత్సహించే కళాశాల మేనేజ్మెంట్‌కు ప్రత్యేక ధన్యవాదాలు" అని తెలిపారు.

ఈ విజయాన్ని పురస్కరించుకొని కళాశాలలో ప్రత్యేక అభినందన సభను నిర్వహించగా కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రెవరెండ్. సిస్టర్ జి. నిర్మల జ్యోతి, ప్రిన్సిపాల్ డాక్టర్ బి. పాముల రెడ్డి, కళాశాల స్టాటప్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ యూ స్పందన, ఇన్స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ కోఆర్డినేటర్ డాక్టర్ షేక్ ఫైజాన్ ఆలీ, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## రైతులకు రుణాల పంపిణీ



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):మంగళగిరి చిన్న పంజా వీధిలోని జీడీసీసీ బ్యాంకు మంగళగిరి శాఖ కార్యాలయంలో ది మంగళగిరి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులకు రుణాలు పంపిణీ చేశారు. ముఖ్య అతిథిగా సంఘం చైర్మన్ గాదె పిచ్చిరెడ్డి హాజరై రైతులకు రుణాలు పంపిణీ చేశారు. అనంతరం పిచ్చిరెడ్డి మాట్లాడారు. సొసైటీ పాలకవర్గం బాధ్యతలు చేపట్టిన నాలుగు రోజులకే రైతులకు రుణాలు పంపిణీ చేయడం సంతోషంగా ఉందన్నారు. 41 లక్షల ఇరవై ఒక్క వేల రూపాయలు రుణాలు రైతులకు పంపిణీ చేయడం జరిగిందన్నారు. రైతులు రుణాలను సద్వినియోగం చేసుకొని పంట బాగా పండించి అభివృద్ధి చెందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు అందె శివశంకరరావు, వాసా వేణు కుమార్, ఇన్చార్జి సీఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎల్వోసీ చెక్కు అందజేత



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):అనారోగ్యంతో బాధపడుతున్న తాడేపల్లి మండలం, ఉండవల్లి గ్రామానికి కు చెందిన మెరుగు ధర్మారావు కి మంత్రి నారా లోకేష్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి రూ.2,50,000 విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్(ఎల్వోసీ) మంజూరైంది. బాధితుని ఇంటికి వెళ్ళి కుటుంబసభ్యులకు చెక్కును అందజేశారు. ఎల్వోసీ చెక్కు రావడానికి కృషి చేసిన మంత్రి నారా లోకేష్ కు ధర్మారావు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కుని అందజేసిన వారిలో మండల పార్టీ అధ్యక్షులు దాసరి కృష్ణ, గ్రామ పార్టీ అధ్యక్షులు వంగా నరేంద్ర,రాయపూడి కిరణ్, గాదె బసివిరెడ్డి,రాజా రమేష్, వల్లభాపురం శంకర్, మలిశెట్టి పిచ్చియ్య, మలిశెట్టి పండు,భార్గవ్, రాము, తుపాకుల కోటి, కుమార్, జొన్న శ్రీను తదితరులు ఉన్నారు.

# పరిశుభ్ర, ఆరోగ్యంపై అవగాహన కల్పించండి

- స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్రలో భాగంకండి
- చిన్నారులకు పరిశుభ్రత అలవాటుగా మారాలి
- తల్లిదండ్రులు కూడా బాధ్యత తీసుకోవాలి
- టీడీపీ శ్రేణుల సమావేశంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్



గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్): విద్యా సంస్థలు, గృహ సముదాయాలు, పబ్లిక్ ప్రదేశాల్లో పరిశుభ్రత, ఆరోగ్యంపై అవగాహన కల్పించాలని టీడీపీ కేడర్ కు గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ సూచించారు. శుక్రవారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో స్థానిక టీడీపీ నేతలు, కార్యకర్తలతో ఎమ్మెల్యే సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడారు. మీ ప్రాంతాల్లో పాఠశాలలు, ఇతర సముదాయాల్లో స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్రపై అవగాహన కల్పించాలని సూచించారు. చేతులు శుభ్రం చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. వాతావరణ పరిస్థితులు మారుతున్నందుకు జలుబు, జ్వరం వంటి లక్షణాలతో ఎక్కువ మంది బాధ పడుతున్నారని తెలిపారు. ప్రతి రోజూ వేడి నీళ్లు తాగాలని, తల్లిదండ్రులు కూడా వీటిపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు స్వచ్ఛాంధ్ర–స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా రాష్ట్రాన్ని ఆరోగ్యాంధ్ర ప్రదేశ్ గా తీర్చిదిద్దేందుకు కంకణం కట్టుకున్నారని తెలిపారు. అందులో ప్రతి ఒక్కరూ భాగస్వాములవ్వాలని సూచించారు. ఉదయం నిద్ర లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు చిన్నారులకు స్వచ్ఛత, ఆరోగ్యంపై ప్రతి రోజూ వివరిస్తూ ఉంటే అదే క్రమశిక్షణ అలవడుతుందని తెలిపారు. దీనిని ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు టీడీపీ శ్రేణులు ముందుండాలని సూచించారు.

# పెదవడ్లపూడి గ్రామంలో ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం

- స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన నందం అబద్దయ్య



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్): మంగళగిరి నియోజకవర్గంలోని మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించి వారిలో ఆర్థిక పరిపుష్టి కల్పించడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య తెలిపారు.

మంగళగిరి మండలం పెదవడ్లపూడి గ్రామంలో బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్, ఈడబ్ల్యూఎస్ వారి సహకారంతో మహిళల కోసం ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రంను రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య స్థానిక నాయకులతో కలిసి శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నందం అబద్దయ్య, టీటీడీ సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మహిళలకు ఎప్పుడు అండగా ఉంటుందని, ప్రభుత్వం స్వయం ఉపాధి కోసం కల్పిస్తున్న ఇటువంటి శిక్షణలను మహిళలు సద్వినియోగం చేసుకుంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్న తమ కుటుంబాలను చక్కదిద్దుకోవచ్చని అన్నారు. శిక్షణలో రాణించి పలువురు మహిళలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. మూడు నెలల పాటు శిక్షణ పొందిన తర్వాత ఉచితంగా కుట్టు మిషన్లు అందించబడతాయని చెప్పారు. మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్, మండల మహిళా అధ్యక్షురాలు గడ్డిపాటి అపర్ణ, యేళ్ళ శివరామయ్య, మాదల రమేష్ బాబు, పందిపాటి ఏసు ప్రసాద్, అన్నే చంద్రశేఖర్, చిట్టిబొమ్మ వెంకటేశ్వరరావు, యేమినేని సుధాకర్, అన్నే నందకిషోర్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరులో భారీ ఎత్తున కార్డన్ & సెర్చ్ ఆపరేషన్



గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్): గుంటూరు జిల్లా పట్టాభిపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోబాల్ట్‌పేట 3వ లైన్ నుంచి 7వ లైన్ వరకు శుక్రవారం భారీ ఎత్తున కార్డన్ & సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ ప్రత్యక్షంగా పాల్గొని ప్రతి వీధిని పరిశీలించారు. ముగ్గురు డీఎస్పీలు, 8 మంది సీఐలు, 12 మంది ఎస్సైలు, మొత్తం 125 మంది పోలీస్ సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

ఆపరేషన్‌లో భాగంగా ఎస్పీ స్థానికులతో మాట్లాడి శాంతి భద్రతలకు సంబంధించి సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. ప్రతి వీధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పరిశీలించి, సున్నిత ప్రాంతాలు, జనసంచారం ఎక్కువగా ఉండే ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని అధికారులకు సూచించారు.

ఫింగర్ ప్రింట్ పరికరాల సహాయంతో అనుమానితులను తనిఖీ చేసి, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికల గురించి వివరాలు సేకరించారు. ధృవీకరణ పత్రాలు లేని, నెంబర్ ప్లేట్లు లేని 61 ద్విచక్ర వాహనాలు, నాలుగు ఆటోలను గుర్తించారు. సరైన పత్రాలు సమర్పించిన యజమానులకు వాహనాలు తిరిగి ఇస్తామని, లేనివాటిని సీజ్ చేస్తామని పోలీసులు తెలిపారు.

ప్రతి నెల లేదా రెండు నెలలకు ఒక్కసారి ఈ తరహా ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇప్పటికే తెనాలి, మంగళగిరి, తాడేపల్లిలో కూడా ఇటువంటి చర్యలు చేపట్టామని, గంజాయి ముఠాలు, యువకుల అల్లర్లు, రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలను కట్టడి చేయడమే లక్ష్యమని చెప్పారు. డ్రోన్ కెమెరాలతో ప్రతి వీధిని పరిశీలించిన పోలీసులు, స్థానికులతో మాట్లాడి గంజాయి వినియోగం, యువకుల అల్లర్లు, కొత్తవారి సంచారం వంటి అంశాలపై సమాచారం సేకరించారు. సీసీ కెమెరాలు నేరాల నివారణ, నేరస్తుల గుర్తింపు, సాక్ష్యాల సేకరణ, అత్యవసర పరిస్థితుల గుర్తింపులో ఎంతగానో ఉపయోగపడతాయని ఎస్పీ వివరించారు. గడచిన ఆరు నెలల్లో 35 కేసుల్లో 200 మందికి పైగా గంజాయి నిందితులను గుర్తించామని, గంజాయి నిర్మూలన దిశగా మరింత పటిష్టమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెస్ట్ డీఎస్పీ అరవింద్, మహిళా పోలీస్ స్టేషన్ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, సీసీఎస్ డీఎస్పీ శివాజీ రాజు, పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు, ఇతర సీఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి

- గుంటూరు కమిషనర్ పులి శ్రీనివాసులు



గుంటూరు (జర్నలిస్ట్ ఫైల్):నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టే అన్ని అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు కచ్చితంగా పాటించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఆర్టీఓ ఆఫీస్ రోడ్‌లో జరుగుతున్న సెంట్రల్ డివైడర్ పనులను, అలాగే రెడ్డిపాలెం, గోరంట్ల, శ్రీనగర్, పట్టాభిపురం ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన భవనాలు, రోడ్లు, డ్రైన్ల ఆక్రమణలపై పర్యవేక్షణ చేసి సంబంధిత అధికారులకు సూచనలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో జరుగుతున్న రోడ్లు, డ్రైన్లు, కల్వర్టు, డివైడర్ నిర్మాణాల్లో నాణ్యత లోపం ఉంటే సంబంధిత ఎమినిటి కార్యదర్శులు, ఏఈలపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇప్పటికే సిద్ధార్థ ఇంజినీరింగ్ కళాశాల ప్రొఫెసర్ల ద్వారా క్వాలిటీ పరీక్షలు జరుపుతున్నామని తెలిపారు.

రెడ్డిపాలెం, గోరంట్ల ప్రాంతాల్లో ఆక్యుపెన్సీ కోసం దరఖాస్తు చేసిన భవనాలను పరిశీలించిన కమిషనర్, శివారు ప్రాంతాల్లో భవన నిర్మాణదారులు తప్పనిసరిగా డ్రైన్‌ను మెజర్ డ్రైన్ వరకు నిర్మించాలంటూ ఆదేశించారు. పట్టాభిపురం మెయిన్ రోడ్‌లోని జిఎంసి షాపింగ్ కాంప్లెక్స్‌ను పరిశీలించి, అక్కడి షాప్‌ల అద్దెలు, లీజు గడువు వివరాలను రెవెన్యూ అధికారుల నుంచి సేకరించారు. రోడ్లపై ఆక్రమణలు వెంటనే తొలగించాలంటూ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. తదుపరి ఆర్టీఓ కార్యాలయం సమీపంలోని అన్న క్యాంటీన్‌ను సందర్శించి, అక్కడ భోజనం చేస్తున్న వారితో ఆహారం నాణ్యత, రుచి గురించి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. క్యాంటీన్ పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అక్షయపాత్ర సిబ్బందిని కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో ఇన్‌ఛార్జ్ ఎంహెచ్ఓ రామారావు, పట్టణ ప్రణాళిక, ఇంజినీరింగ్, ప్రజారోగ్య విభాగాల అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మెగాస్టార్ చిరంజీవి జీవితం స్ఫూర్తిదాయకం

- మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ జనసేన పార్టీ నాయకులు గంజి చిరంజీవి
- చిరంజీవిని స్ఫూర్తిగా తీసుకొని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని యువతకు పిలుపు
- జనసేన పార్టీ నాయకులు కంకణాల శంకర ఆధ్వర్యంలో లిటిల్ విలేజ్ నందు మెగా రక్తదాన శిబిరం
- అంగ రంగ వైభవంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు
- 70 ఏళ్ల వయసులోనూ మెగాస్టార్ క్రేజ్ తగ్గలేదని కంకణాల శంకర్ స్పష్టీకరణ



మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):మెగాస్టార్ చిరంజీవి జీవితం స్ఫూర్తిదాయకం అని మంగళగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు రంజి చిరంజీవి అన్నారు. పద్మ విభూషణ్ మెగాస్టార్ డాక్టర్ చిరంజీవి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ ఆధ్వర్యంలో మంగళగిరి మండలం చినకాకాని పరిధి లిటిల్ విలేజ్ రెస్టారెంట్ నందు శుక్రవారం మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. తొలుత గంజి చిరంజీవి, కంకణాల శంకర్ లు రక్తదానం చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గంజి చిరంజీవి మాట్లాడుతూ, మెగాస్టార్ చిరంజీవి సినీ రంగంలో అంచలంచెలుగా ఎదిగారని అన్నారు. చిరంజీవి ఫైట్లు, డ్యాన్సులతో తిరుగులేని, ఎదురులేని స్టార్ గా అభిమానుల హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు. మెగాస్టార్ నటించిన అనేక చిత్రాలు సమాజానికి మంచి సందేశాన్ని ఇచ్చాయని తెలిపారు. రక్తదానం, నేత్రదానం కార్యక్రమాల ద్వారా ఎంతో మంది ప్రాణాలు నిలిపిన ప్రాణదాత స్ఫూర్తి ప్రదాత చిరంజీవి అని ప్రశంసించారు. ఆయన సోదరుడు పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి సమాజాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారని తెలిపారు. అటువంటి పవన్ కళ్యాణ్ కు చిరంజీవి ఆదర్శమని అన్నారు. మెగాస్టార్ ను స్ఫూర్తిగా తీసుకొని యువత సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు.

**70 ఏళ్ల.వయసులోనూ ఆయన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు..**

కంకణాల శంకర్

70 ఏళ్లవయసులోనూ మెగాస్టార్ చిరంజీవి క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదని చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల శంకర్ అన్నారు. విశ్వంభర చిత్రానికి సంబంధించి కొన్ని సన్నివేశాలు అద్భుతంగా ఉన్నాయని పేర్కొన్నారు. కరోనా సమయంలో మెగాస్టార్ చిరంజీవి పిలుపునిచ్చిన నేపథ్యంలో మంగళగిరి ప్రాంతంలో ఆక్సిజన్ సిలిండర్లను పంపిణీ చేసి ఎన్నో విలువైన ప్రాణాలను కాపాడినట్లు చెప్పారు. చిత్ర పరిశ్రమకు రాజు రారాజు మెగాస్టార్ చిరంజీవి అని తెలిపారు మెగాస్టార్ స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఆయన సోదరుడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధికి విశేషమైన కృషి చేస్తున్నారని అన్నారు. మెగాస్టార్ చిరంజీవి మరిన్ని పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.

ఈ కార్యక్రమంలో లిటిల్ విలేజ్ రెస్టారెంట్ అధినేత కన్నెగంటి వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ వీర మహిళ నాయకులు బడే కోమలి, నాయకులు మునగపాటి మారుతి, తోట శీను, నవబోతు తేజ, గుగ్గిళ్ళ సురేష్, చెన్నం వీరాంజనేయులు, సాంబశివరావు, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## పీ.వీ.కే నాయుడు మార్కెట్ లో అసౌకర్యాలపై ఎమ్మెల్యే గళ్ళా మాధవి తీవ్ర ఆగ్రహం



గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పీ.వీ.కే నాయుడు మార్కెట్ లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా మార్కెట్ లోని మౌలిక సదుపాయాలపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు.

వర్తకుల సమస్యలను ఎమ్మెల్యే గళ్ళా మాధవి అడిగి తెలుసుకున్నారు. వర్షాకాలంలో నీరు నిలిచిపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఎమ్మెల్యే గళ్ళా మాధవి దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సమస్యలను పరిష్కరించాలని ఈఈ, ఎస్.ఈ లను పిలిపించి, ఆగ్రహం వ్యక్తం చేశారు.

సంవత్సరం క్రితం తన పర్యటన సమయంలో కూడా సమస్యలు అదే స్థాయిలో ఉన్నాయని, చిన్న సమస్యలను కూడా పరిష్కరించలేదని ఎమ్మెల్యే గళ్ళా మాధవి అధికారుల మీద ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా, మహిళల కోసం కనీసం మరుగుదొడ్లు కూడా పూర్తి చేయలేదని, ఇది ఏ విధంగానూ తగదని,దీని వలన మహిళలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని, వెంటనే మరుగుదొడ్ల నిర్మాణాలను పూర్తి చేయాలని ఆదేశించారు.

## వినాయక ఉత్సవాలకు ముందస్తు అనుమతులు తప్పనిసరి




- గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్

గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్): గుంటూరు వినాయక ఉత్సవాల సందర్భంగా మండపాల ఏర్పాటు, ఊరేగింపుల నిర్వహణ కొరకు తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ సూచించారు. గణేష్ మండపాలు, పందిళ్ల ఏర్పాటు చేసుకోవడానికి ఎవరికి ఎటువంటి చలానాలు చెల్లించనవసరం లేదని, అనుమతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సింగిల్ విండో విధానం అనుసరించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఉత్సవాలను నిర్వహించదలచిన కమిటీలు ముందుగా ఒక సమితి రూపంలో ఏర్పడి https://ganeshutsav.net వెబ్‌సైట్ ద్వారా అనుమతులకు దరఖాస్తు చేసుకోవాలి. ఈ విధానం ద్వారా మండపాల ఏర్పాటు, ఊరేగింపులు, నిమజ్జనం వంటి కార్యక్రమాలకు అనుమతులు సులభంగా పొందవచ్చని అధికారులు తెలిపారు.

లిదరఖాస్తు విధానం :లి

వెబ్‌సైట్‌లోకి వెళ్లి న్యూ అప్లికేషన్ పై క్లిక్ చేసి, మొబైల్ నంబర్ నమోదు చేసి ఓటీపీ ద్వారా వెరిఫికేషన్ పూర్తి చేయాలి. ఆపై దరఖాస్తు ఫారంలో పేరు, చిరునామా, మొబైల్ నంబర్, ఈమెయిల్, అసోసియేషన్/కమిటీ పేరు, మండపం స్థలం, విగ్రహం ఎత్తు, మండపం ఎత్తు, పోలీస్ స్టేషన్ పరిధి, కమిటీ సభ్యుల పేర్లు, ఫోన్ నంబర్లు, నిమజ్జనం తేదీ, వాహన వివరాలు నమోదు చేయాలి. దరఖాస్తు సమర్పించిన తర్వాత పోలీసులు ప్రాంగణాన్ని పరిశీలించి అనుమతులు మంజూరు చేస్తారు.

దరఖాస్తుదారులు https://ganeshutsav.net/applicationStatus

## కష్టే ఫలి అనే పదానికి నిర్వచనం మెగాస్టార్ చిరంజీవి



- జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమల శెట్టి కొండలరావు
- భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో ఘనంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు

మంగళగిరి (జర్నలిస్ట్ ఫైల్):కష్టేఫలి అనే పదానికి నిదర్శనం మెగాస్టార్ చిరంజీవి అని జనసేన పార్టీ మంగళగిరి నియోజకవర్గ నాయకులు తిరుమలశెట్టి కొండలరావు అన్నారు. పద్మ భూషణ్ కేంద్ర మాజీ మంత్రి డాక్టర్ మెగాస్టార్ చిరంజీవి 70 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని, శుక్రవారం మంగళగిరి పాత బస్టాండ్ సెంటర్లో భవన నిర్మాణ కార్మికుల సమక్షంలో తిరుమల శెట్టి కొండలరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా తిరుమల శెట్టి కొండలరావు మాట్లాడుతూ, ఏ విధమైన అండ లేకపోయినా చిరంజీవి కష్టపడి ఎదిగి మెగాస్టార్ గా ఉన్నత స్థాయిని అధిరోహించారని తెలిపారు. బ్లడ్ బ్యాంక్, ఐ బ్యాంక్ వంటి సేవా కార్యక్రమాలతో ప్రజల్లో విశేష ఆదరణ పొందారని పేర్కొన్నారు. ఆయన క్రమశిక్షణ, నీతి, నిజాయితీ అనేక అవార్డులను మెగాస్టార్ సొంతం చేసిందని ప్రశంసించారు. కేంద్ర మంత్రిగా ఎన్నో సేవలందించారని తెలిపారు. ఆయన సోదరుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీని స్థాపించి ప్రజల తరపున పోరాడిన తీరును గుర్తు చేశారు. మెగాస్టార్ చిరంజీవి మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు.


INK OF TRUTH

జర్నలిస్ట్ ఫైల్

తెలుగు దినపత్రిక

జర్నలిస్ట్ ఫైల్ దినపత్రిక చందాదారులుగా చేరాలని అనుకుంటున్నారా? అయితే ఈ నెంబర్‌కు ఫోన్ చేయండి

సర్క్యులేషన్ మేనేజర్

76 61 80 59 68

## ఉపరాష్ట్రపతి అభ్యర్థి రాధాకృష్ణన్‌కు సీఎం చంద్రబాబు మద్దతు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థి సీపీ రాధాకృష్ణన్‌ను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు, రాధాకృష్ణన్ అభ్యర్థిత్వానికి తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు.
రాజధానిలో శుక్రవారం జరిగిన ఈ భేటీలో, రాధాకృష్ణన్‌కు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సేవలో భాగస్వామ్యానికి కూటమి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, ఉపరాష్ట్రపతి అభ్యర్థిత్వం పొందిన రాధాకృష్ణన్ అనుభవం దేశానికి ఎంతో మేలునిస్తుందని అన్నారు.
రాధాకృష్ణన్, చంద్రబాబు మధ్య కాసేపు సత్సమావేశం జరిగింది. రాష్ట్ర రాజకీయ పరిణామాలు, జాతీయ రాజకీయాల పై కూడా వారు చర్చించినట్లు సమాచారం.

## తెలుగు కళామతల్లి వరప్రసాదం కొణిదెల శివశంకర వరప్రసాద్



- **ఎక్స్ వేదికగా పద్మవిభూషణ్ డా. చిరంజీవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంత్రి కందుల దుర్గేష్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** మెగాస్టార్ చిరంజీవి 70వ పుట్టినరోజు సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ ఎక్స్ వేదికగా శుభాకాంక్షలు తెలిపారు. తన నటన, డ్యాన్స్, ఫైట్స్, మ్యానరిజంతో తెలుగు తెరకు కమర్షియల్ సినిమాల అర్థం చెప్పిన హీరో, కమర్షియల్ సక్సెస్ ల మధ్య నటనా ప్రావీణ్యాన్ని చూపించిన నటుడు చిరంజీవి అని అన్నారు. ఎన్నో కష్టాలు, సవాళ్లు, అవమానాలను తట్టుకొని స్వయంకృషితో సినీవినీలాకాశంలో మెగాస్టార్ గా ఎదిగిన ఆయన ప్రస్థానం ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. అకుంఠిత దీక్షతో ప్రతి అవకాశాన్ని పట్టువిడవకుండా అందిపుచ్చుకొని నటనలో శిఖరాగ్రాన్ని అధిరోహించిన వ్యక్తి చిరంజీవి అన్నారు.
చిరంజీవి తన అభిమానుల కోసం ఎల్లప్పుడూ ముందుంటారని, ఆపదలో ఉన్నవారిని ఆదుకునేందుకు ఆపద్బాంధవుడిగా మారుతారన్నారు. అగ్రకథానాయకుడిగా దశాబ్దాలుగా ఏలుతున్న చిరంజీవి ఎప్పటికీ అలసిపోని నిత్య శ్రామికుడు అని పేర్కొన్నారు. ఆయన తాజాగా నటిస్తున్న విశ్వంభర, మన శంకర వరప్రసాద్ గారు చిత్రాలు విజయకేతనం ఎగురవేయాలని కాంక్షించారు. జీవితాంతం ఆయురారోగ్యాలతో ఉండాలని ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ కోరారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజాదర్బార్ ఎమ్మెల్యే గళ్ళా మాధవి



**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ సౌకర్యాల విస్తరణనే తన ప్రధాన ధ్యేయమని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి ప్రజాదర్బార్ నిర్వహించారు.
ఈ ప్రజా దర్బార్ కు నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని, తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే గల్లా మాధవికి తెలియజేశారు. ప్రతి పిర్యాదు, వినతిని సంబంధిత అధికారులతో వెంటనే పరిష్కరించాలని గళ్ళా మాధవి ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే గళ్ళా మాధవి మీడియాతో మాట్లాడుతూ ఎన్డీయే కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ముఖ్యంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో తాను వచ్చిన తరువాత గంజాయి వాడకం తగ్గిందని ఎమ్మెల్యే గుర్తు చేశారు.

## ఏపీ బీజేపీ కొత్త రాష్ట్ర కార్యవర్గం ప్రకటింపు



**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఆంధ్రప్రదేశ్ బీజేపీ కొత్త రాష్ట్ర కార్యవర్గాన్ని ప్రకటించింది. రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ శుక్రవారం వివరాలు వెల్లడించారు.
**ఉపాధ్యక్షులు :** బిట్ర శివన్నారాయణ (గుంటూరు), గారపాటి సీతారామాంజనేయ చౌదరి (ఏలూరు), కాపు రామచంద్రారెడ్డి (అనంతపురం), పుట్టేటి సురేందర్ రెడ్డి (నెల్లూరు), పైడి వేణు గోపాలం (శ్రీకాకుళం), కోలా ఆనంద్ (తిరుపతి), బొల్లిన నిర్మలా కిషోర్ (ఏలూరు), గుడిసె దేవానంద్ (శ్రీ సత్యసాయి), డాక్టర్ అశోక్ రాజు (చిత్తూరు), ఆడారి ఆనంద్ కుమార్ (అనకాపల్లి).
**ప్రధాన కార్యదర్శులు :** సన్నారెడ్డి దయాకర్ రెడ్డి (తిరుపతి), నాగోతు రమేష్ నాయుడు (అన్నమయ్య), మట్టా ప్రసాద్ (కృష్ణ), సాలగ్రామ లక్ష్మీ ప్రసన్న (కాకినాడ).
**కార్యదర్శులు :** కె సురేంద్ర మోహన్ (విశాఖపట్నం), రెడ్డి పావని (విజయనగరం), బొమ్ముల దత్తు (తూర్పుగోదావరి), సురవరం గీతా మాధురి (కర్నూలు), బొడ్డు నాగ లక్ష్మి (ఎన్టీఆర్-విజయవాడ), మేకల హనుమంత రావు (పల్నాడు), సందిరెడ్డి శ్రీనివాసులు (అనంతపురం), బోగిరెడ్డి ఆది లక్ష్మి (పశ్చిమ గోదావరి), ఉమ్మిడి సుజాత (విశాఖపట్నం), ఈరోజి స్వప్న కుమారి (అల్లూరి సీతారామరాజు).
**ఇతరులు :** రాష్ట్ర కోశాధికారిగా మొగళ్ల నాగేంద్రరావు (విశాఖపట్నం), సంయుక్త కోశాధికారిగా కందుకూరి సత్య నారాయణ (నెల్లూరు), కార్యాలయ కార్యదర్శిగా బి.ఎల్.ఎన్.పవన్ (ఎన్టీఆర్-విజయవాడ) నియమితులయ్యారు.
రాష్ట్ర సెల్స్ కన్వీనర్‌గా కె.చిరంజీవి రెడ్డి (అనంతపురం), కో-కన్వీనర్‌గా నిడమనూరి సూర్య కళ్యాణ్ చక్రవర్తి (ప్రకాశం) నియమించబడ్డారు.

# అందరి సమన్వయంతో కమిటీల ప్రక్రియ పూర్తి : ఎమ్మెల్సీ ఆలపాటి



**తెనాలి,(జర్నలిస్ట్ ఫైల్)** తెలుగుదేశం పార్టీ సంస్థాగతంగా బలోపేతం చేసుకునే కార్యాచరణలో, నిర్మాణాత్మకంగా వ్యవహరిస్తూ ప్రతి రెండు సంవత్సరములకు ఒకసారి గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు కమిటీల ప్రక్రియకు తగు ప్రాధాన్యం ఇస్తున్న పార్టీ తెలుగుదేశం పార్టీ అని, తెనాలి నియోజకవర్గంలో, పట్టణ మండల పార్టీల కమిటీల ప్రక్రియను పూర్తి చేసామని, నియోజకవర్గ సమన్వయకర్త ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నియోజకవర్గ సమన్వయకర్త, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ కమిటీలలో బాధ్యుల వివరాలను ప్రకటించారు. పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా మహమ్మద్ కుద్దూస్, ప్రధాన కార్యదర్శిగా వసంతం అశోక్, పట్టణ తెలుగు యువత అధ్యక్షుడిగా కొల్లూరు శ్రీధర్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షుడిగా పణి దుర్గ, కార్యదర్శిగా దీవి సత్యనారాయణ, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులుగా షేక్ సుభాని, కార్యదర్శిగా షేక్ నాగూర్, పట్టణ మహిళా విభాగమ అధ్యక్షురాలుగా దేవినేని రమాదేవి, కార్యదర్శిగా అన్నం మల్లేశ్వరి, పట్టణ రైతు సంఘం అధ్యక్షులుగా దేవినేని సురేష్, కార్యదర్శిగా పోతురాజు, పట్టణ లీగల్ సెల్ అధ్యక్షుడిగా ఇందుపల్లి రాజారాం, ప్రధాన కార్యదర్శి శెట్టి వెంకటేశ్వరరావు, ఎస్సి సెల్ అధ్యక్షుడు అత్తోట శ్యామ్, ఎస్టీ సెల్ అధ్యక్షుడుగా రాములు నాయక్, కార్యదర్శిగా ఆదిత్యనాయక్, టిఎన్టియుసి అధ్యక్షులుగా అన్నం పిన్నారావు, మండలపార్టీ అధ్యక్షుడుగా నల్లిబోయిన నాగేశ్వరరావు, కార్యదర్శి గా భరత్, మండల తెలుగు యువత అధ్యక్షులుగా శాఖమూరి సురేష్, కార్యదర్శిగా మంద అఖిల్, మండల తెలుగు మహిళ అధ్యక్షురాలుగా పెనమల అనిత, కార్యదర్శిగా ముక్తే శిరీష, మండల మైనార్టీ విభాగం అధ్యక్షులుగా షేక్ అజీజ్, ప్రధానకార్యదర్శిగా పఠాన్ గౌస్, టిఎన్టియుసి అధ్యక్షులు కొండేటి రామారావు, ప్రధాన కార్యదర్శి కోడూరు రాజేష్, తెలుగు రైతు అధ్యక్షులు తులాబందుల శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పినపాటి చంద్రశేఖర్, బీసీ సెల్ అధ్యక్షులు వాకా నాగర్జున, ప్రధాన కార్యదర్శి గండికోట రమేష్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సుబ్బారావు, ప్రధాన కార్యదర్శి జయరాం నాయక్, ఎస్సీ సెల్ అధ్యక్షులు మొవ్వాదేవిడ్, ప్రధాన కార్యదర్శి మద్దు సతీష్, చైర్ సెల్ అలపర్తి శ్రీకృష్ణ, ప్రధానకార్యదర్శి పసుపులేటి వెంకటేశ్వరరావు, కొల్లిపర మండల పార్టీ అధ్యక్షులుగా చినకోటిరెడ్డి, ఉపాధ్యక్షులు యేమినేని శివ పార్వతి, ప్రధాన కార్యదర్శి సాల్మన్ రాజు, మండల తెలుగు రైతుఅధ్యక్షులు ఉయ్యూరు వెంకట రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఉప్పల కృష్ణమూర్తి, మండల తెలుగు మహిళ బొంతు చంద్రిక, ప్రధాన కార్యదర్శి లుక్క జ్యోతి, మండల తెలుగు యువత అధ్యక్షుడిగా కొప్పరాజు శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా భరత్, సాంస్కృతిక విభాగం అధ్యక్షులుగా అధ్యక్షులు జొన్నల బసివిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా అ-రవపల్లి అప్పయ్య, వాణిజ్య విభాగం అధ్యక్షులుగా కొల్లా భవాని ఉమామహేశ్వరరావు, చందుభార్గవ్, టిఎన్ టియుసి పోలీస్, బండి గౌతమ్ రెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా కనపాల రవిబాబు, ప్రధాన కార్యదర్శి కనపర్తి మహేష్ బాబు, బీసీ సెల్ అధ్యక్షులు దేశభొయిన అయ్యప్ప, ప్రధాన కార్యదర్శి బసవయ్య, ఎస్టి సెల్ బి రవి నాయక్, ప్రధాన కార్యదర్శి వి ఎల్ కోటేశ్వరరావు, లను నియమించినట్లు ప్రకటించారు. అనంతరం కూటమి ప్రభుత్వ విధానాలను వివరించారు. నాటి వైసిపి పాలకుల అరాచకాలను ఎండగడతామని, వారిని కాపాడే ప్రయత్నం ఎవరు చేసిన వదిలేది లేదన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వ్యర్థాలను వనరులుగా మలచాలి: పీసీబీ చైర్మన్ క్రిష్ణయ్య



**విజయవాడ,(జర్నలిస్ట్ ఫైల్):** "వ్యర్థాలను రీసైక్లింగ్, పునర్వినియోగం, సృజనాత్మక మార్పుల ద్వారా విలువైన ఉత్పత్తులుగా మలచవచ్చు. ఆ దిశగా కృషి చేస్తే పర్యావరణానికి మేలు జరుగుతుంది" అని ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) ఛైర్మన్ డా. పి. క్రిష్ణయ్య అన్నారు.
రాష్ట్రంలోని పరిశ్రమలు, వ్యవసాయం, పశు సంవర్ధక, మత్స్య రంగాల నుంచి వచ్చే వ్యర్థాలను నిరుపయోగంగా వదిలేయకుండా వనరులుగా వినియోగించాలని ఆయన సూచించారు. ఉపాధి పెంపుదలతో పాటు ఆర్థికాభివృద్ధి సాధించడానికి వ్యర్థాల వినియోగం దోహదపడుతుందని తెలిపారు.
ఈ అంశంపై శుక్రవారం విజయవాడలోని పీసీబీ ప్రధాన కార్యాలయంలో వర్క్‌షాప్ జరిగింది. పీసీబీ ఛైర్మన్ డా. క్రిష్ణయ్య, మెంబర్ సెక్రటరీ శరవణన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి వ్యవసాయ, పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రాజశేఖర్‌తో పాటు పలువురు ఉన్నతాధికారులు, విశ్వవిద్యాలయాల ఉపకులపతులు హాజరయ్యారు.
పీసీబీ చీఫ్ ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ ఎం. రాజశేఖర్ వివిధ రంగాల్లో వ్యర్థాల ఉత్పత్తి, వాటి నిర్వహణపై వివరించారు. నిపుణులు తమ తమ రంగాల్లో ఎదురవుతున్న సవాళ్లను చర్చించి పరిష్కార సూచనలు ఇచ్చారు. గ్రామ స్థాయిలో రీసైక్లింగ్ యూనిట్లు ఏర్పాటు చేస్తే వ్యర్థాల భారం తగ్గడంతో పాటు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని వారు అభిప్రాయపడ్డారు.
రాష్ట్ర మంత్రివర్గం ఆమోదం తెలిపిన రీసైక్లింగ్ పాలసీ ద్వారా పర్యావరణ అనుకూల పరిశ్రమలు పెరుగుతాయని డా. క్రిష్ణయ్య తెలిపారు. రీసైక్లింగ్‌కు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వడం వల్ల అనుబంధ పరిశ్రమలు రాష్ట్రంలో ఎక్కువగా ఏర్పడతాయని చెప్పారు. వ్యవసాయ రంగంలో మల్చింగ్ ఫిల్మ్‌లు, డ్రిప్ ఇరిగేషన్ పైపులు, మత్స్యకారుల వాడని వలలు, హార్టికల్చర్‌లో షేడ్ నెట్ల వాడకం నేల తల్లికి హానికరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వాటికి ప్రత్యామ్నాయ మార్గాలను అవలంబించాలని వ్యవసాయ శాఖ అధికారులను సూచించారు.

## ఆన్ కాల్ డ్రైవర్లకు కూడా డబుల్ డ్యూటీ అమౌంట్ - డైలీ ఇన్సెంటివ్‌లు చెల్లించాలి

- **ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్**

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** ఏపీఎస్ఆర్టీసీ రెగ్యులర్ డ్రైవర్లకు చెల్లిస్తున్న డబుల్ డ్యూటీ (డిడి) అమౌంట్‌ను ఆన్ కాల్ డ్రైవర్లకు కూడా సమానంగా చెల్లించాలని, అలాగే డైలీ ఇన్సెంటివ్‌లను అద్దె బస్సు డ్రైవర్లు, ఆన్ కాల్ డ్రైవర్లకు కూడా ఇవ్వాలని ఏపిపిటిడి (ఆర్టీసీ) ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ప్రస్తుతం ఆర్టీసీలో డ్రైవర్ల ఖాళీల భర్తీకి ప్రభుత్వం నుండి అనుమతులు రాకపోవడంతో, బస్సుల నిర్వహణకు ఆటంకం కలగకుండా ఉండేందుకు యాజమాన్యం ఇటీవల డబుల్ డ్యూటీ చేసే కండక్టర్లకు రూ. 700-900, డ్రైవర్లకు రూ. 800-1,000, నైట్‌హాల్ట్ డ్యూటీలకు కండక్టర్లకు రూ. 1,800, డ్రైవర్లకు రూ. 2,000 చెల్లించాలని ఆదేశాలు ఇచ్చినందుకు రాష్ట్ర కమిటీ కృతజ్ఞతలు తెలిపింది. అయితే, కొన్ని జిల్లాల డిపోలలో మాత్రం ఈ ఆదేశాలు అమలు చేయడంలో వ్యత్యాసాలు ఉన్నాయని నాయకులు తెలిపారు. పల్లె వెలుగు, నాన్‌స్టాప్, ఎక్స్‌ప్రెస్ సేవల ఆధారంగా లెక్కలు చూపుతూ సింగిల్ మస్టర్ డ్యూటీకి ఆన్ కాల్ డ్రైవర్లకు రూ. 1,000 బదులుగా రూ. 800/900, డబుల్ మస్టర్ డ్యూటీలకు రూ. 2,000 బదులుగా రూ. 1,800/ 1,600/ 1,500/ 1,200 చెల్లిస్తున్నారని ఆరోపించారు. దీంతో ఆన్ కాల్ డ్రైవర్లు కష్టానికి తగిన పారితోషికం పొందక అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. అలాగే, గతంలో ప్రతిరోజు డ్యూటీ చేసే అద్దె బస్సు, ఆన్ కాల్ డ్రైవర్లకు కూడా డైలీ ఇన్సెంటివ్‌లు చెల్లించేవారని, ఇప్పుడు కొన్ని డిపోలలో ఆ చెల్లింపులు నిలిపివేయడం దురదృష్టకరమని విమర్శించారు. ముఖ్యంగా, స్త్రీశక్తి పథకం విజయవంతం కావాలన్న ఉద్దేశంతో స్త్రీశక్తి టికెట్‌పై ఇన్సెంటివ్‌లు ఇచ్చేలా ఆదేశాలు ఇచ్చిన యాజమాన్యం, అదే సమయంలో ఆన్ కాల్ డ్రైవర్లకు మాత్రం డైలీ ఇన్సెంటివ్‌లు నిలిపివేయడం ఆమోదయోగ్యం కాదని రాష్ట్ర కమిటీ పేర్కొంది. ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అద్దె బస్సు డ్రైవర్లు, ఆన్ కాల్ డ్రైవర్లకు కూడా డబుల్ డ్యూటీ అమౌంట్, డైలీ ఇన్సెంటివ్‌లు సమానంగా చెల్లించాలనే విజ్ఞప్తితో ఆర్టీసీ విసి %డ% యం.డి ద్వారకా తిరుమలరావుకు లేఖ ఇచ్చామని ఏపిపిటిడి రాష్ట్ర అధ్యక్షులు పలిశెట్టి దామోదరరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.వి.నరసయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## ప్రత్యేక అవసరాల చిన్నారులకు 2 నెలల్లో కొత్త ఉపకరణాలు : చీఫ్ విప్ జీవీ

- **జీవాలయంలో ఉచిత ఉపకరణాల నిర్ధరణ శిబిరాన్ని ప్రారంభించిన చీఫ్ విప్ జీవీ**



**వినుకొండ (జర్నలిస్ట్ ఫైల్):** వినుకొండ నియోజకవర్గంలోని ప్రత్యేక అవసరాల చిన్నారులకు రెండు నెలల్లో కొత్త పరికరాలు, ఉపకరణాలు అందిస్తామని ప్రభుత్వ చీఫ్‌విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు తెలిపారు. ప్రత్యేక అవసరాల పిల్లల విషయంలో గతంలో ఎన్నడూ లేనంతగా కూటమి ప్రభుత్వం శ్రద్ధ చూపిస్తోందని, వారికి కావాల్సిన అన్ని వసతులు, ఆర్థిక సహాయాలు కూడా లభించేలా చేస్తున్నామన్నారు. వినుకొండ లయోల ఇంగ్లీష్ మీడియం పాఠశాల(జీవాలయం)లో శుక్రవారం పాఠశాల విద్యా శాఖ- సమగ్ర శిక్షా అభియాన్ ఆధ్వర్యంలో ప్రత్యేక అవసరాల విద్యార్థులకు ఉచిత ఉపకరణాల పంపిణీ కోసం ఉచిత ఉపకరణాల నిర్ధరణ శిబిరం నిర్వహించారు. చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ప్రత్యేక అవసరాలు గల చిన్నారుల కోసం తెలుగుదేశం గత ప్రభుత్వంలోనే ప్రత్యేక ఆర్థిక సహాయ కార్యక్రమాన్ని ప్రారం భించిన విషయాన్ని గుర్తు చేశారు. మధ్యలో అయిదేళ్ల వైకాపా పాలనలో అది కూడా నిలిపివేయడం దుర్మార్గం అన్న జీవీ ఇప్పుడు రూ. 3వేల సాయాన్ని రెట్టింపు చేసి రూ. 6 వేలు అందిస్తున్నామన్నారు. ముఖ్యంగా విభిన్న ప్రతిభావంతులైన చిన్నారుల విషయంలో మంత్రి నారా లోకేష్‌ఎం తో మానవత్వంతో ఆలోచించి భవిత కేంద్రాల ద్వారా విశేష సేవలు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 85వేల మంది ఉన్న ఆటిజం విద్యార్థుల కోసం 2,282మంది స్పెషల్ టీచర్లను ఏర్పాటు చేస్తున్నామని, ఫిజియోథెరపిస్ట్‌లను కూడా నియమిస్తున్నా మన్నారు. రాష్ట్రం మొత్తం మీద 125 ఆటిజం కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఎవరికి ఏ అవసరమో గుర్తించామని 2నెలల్లో వారికి ఆ మేరకు కొత్త పరికరాలు, ఉపకరణాలు ఇస్తామన్నారు.

## సినీ చరిత్రలో చిరు అధ్యాయం సువర్ణలిఖితం



- **నటుడిగానే కాకుండా సమాజ సేవకుడి ఆదర్శం**
- **తెలుగు సినిమాను ప్రపంచానికి చాటి చెప్పిన గొప్ప నటుడు**
- **గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్**
- **నియోజకవర్గంలో ఘనంగా చిరు జన్మదిన వేడుకలు**

**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** తెలుగు సినీ చరిత్రలో చిరంజీవి అధ్యాయం సువర్ణలిఖితమని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనారిటీస్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. శుక్రవారం గుంటూరు తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలోపాటు నియోజకవర్గ వ్యాప్తంగా మెగాస్టార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆయా కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే నసీర్ జన్మదినోత్సవ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగు సినీ పరిశ్రమకు దొరికిన ఆణిముత్యం చిరంజీవి అని కొనియాడారు. పాతతరం, కొత్తతరానికి వారధిగా తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పారని తెలిపారు. వెండి తెరపై చిరంజీవి స్టెప్పులకు ఉర్రూతలూగని వారంటూ లేరని, అందరూ ఆయన అభిమానులేనని పేర్కొన్నారు. కేవలం నటుడుగానే కాకుండా బ్లడ్ బ్యాంక్ ద్వారా వేల మందికి సేవ చేస్తున్న ఆదర్శ నాయకుడని చెప్పారు. స్వయంకృషితో ఎదిగిన చిరంజీవి నలుగురిలో ఒక్కడిలా కాకుండా నలుగురికీ తానే మార్గదర్శకునిగా ఎదిగిన తీరు అందరికీ ఆదర్శమని అన్నారు. చిరంజీవి వ్యక్తిత్వం, సహనం ఆయనకు కీర్తిని సంపాదించిపెట్టాయని తెలిపారు. చిరంజీవి సినిమా అంటే ఒక ఎమోషనల్ అని, అది కేవలం రెండున్నర గంటల సినిమా మాత్రమే కాదని అన్నారు. ఆయన సినిమాలు వినోదమే కాకుండా సమాజాన్ని మేల్కొలిపేలా ఉంటాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో కాపు సంఘ నాయకులు, కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## యూరియా బ్లాక్ మార్కెట్‌పై విజిలెన్స్ దాడులు

**అమరావతి (జర్నలిస్ట్ ఫైల్):** రైతులకు అత్యంత కీలకమైన యూరియా ఎరువును దాచిపెట్టడం (హోర్డింగ్), బ్లాక్ మార్కెటింగ్ నివారించేందుకు రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక దాడులు నిర్వహిస్తున్నట్లు విజిలెన్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం తెలిపింది. విభాగం డైరెక్టర్ జనరల్ హరీశ్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు గోదాములు, హోల్‌సేల్ డీలర్లు, రిటైల్ షాపులపై తనిఖీలు చేస్తున్నారు. వ్యవసాయోత్పత్తి పెంపుదలలో యూరియా కీలక పాత్ర పోషిస్తుందని అధికారులు గుర్తుచేశారు. యూరియాను దారి మళ్లించడం, అక్రమంగా నిల్వ చేయడం, బ్లాక్ మార్కెటింగ్ చేయడం రైతులకు తీవ్ర ఇబ్బందులు కలిగించడంతో పాటు చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నియమాల ప్రకారం నిల్వలు, పంపిణీ జరుగుతున్నాయా లేదా అన్నది క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్టు తెలిపారు. ఈ రకమైన అక్రమ చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తప్పవని విజిలెన్స్ అధికారులు హెచ్చరించారు. యూరియా అక్రమ నిల్వలు లేదా దారి మళ్లింపులపై సమాచారం ఉన్నవారు సమీప విజిలెన్స్ కార్యాలయానికి తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. రైతుల ప్రయోజనాలను కాపాడటానికి, ఎరువుల సమయానుకూల లభ్యత కోసం అందరూ సహకరించాలని విజిలెన్స్ శాఖ కోరింది.

## శ్రీశైలం అన్నప్రసాద పథకానికి విరాళం



**శ్రీశైలం (జర్నలిస్ట్ ఫైల్):** శ్రీశైలం దేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద పథకానికి విరాళాలు అందుతున్నాయి. డోన్, కర్నూలు జిల్లా చెందిన శ్రీ రాజ విజయ్‌కుమార్ శుక్రవారం రూ. 1,00,000/- విరాళాన్ని అందజేశారు. ఈ మొత్తాన్ని దేవస్థానం సహాయ కార్యనిర్వహణాధికారి సతీష్ మల్లిక్, పర్యవేక్షకురాలు పి. దేవిక స్వీకరించారు. అనంతరం దాతకు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి సత్కరించారు.

# గుంటూరులో ఆటోలకు ట్రాఫిక్ పోలీస్ నంబర్ కేటాయింపు





**గుంటూరు(జర్నలిస్ట్ ఫైల్):** గుంటూరు నగరంలో ప్రయాణికుల భద్రతను పెంపొందించడంతో పాటు అనధికార ఆటోలను క్రమబద్ధీకరించేందుకు ట్రాఫిక్ పోలీస్ నంబర్ అమలు చేస్తున్నారు. ఈస్ట్ ట్రాఫిక్ పోలీస్ కార్యాలయంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సతీష్‌కుమార్ ఆటో డ్రైవర్లతో సమావేశమై పలు సూచనలు చేశారు.
ట్రాఫిక్ పోలీస్ నంబర్ కేటాయింపు ప్రక్రియ 2025 ఫిబ్రవరిలో ప్రారంభమై ఇప్పటి వరకు 10,600 ఆటోలకు నంబర్లు జారీ అయినట్లు తెలిపారు. అయితే ఇంకా సుమారు 5,000 ఆటోలు ఈ నంబర్ పొందకుండా నడుస్తున్నాయని గుర్తించారు. వీరు సెప్టెంబర్ చివరి వం-కు ట్రాఫిక్ పోలీస్ కార్యాలయాన్ని సంప్రదించి సరైన ధృవపత్రాలతో నంబర్ పొందాలని సూచించారు. ఆ తరువాత ప్రత్యేక డ్రైవ్ చేపట్టి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఆటో డ్రైవర్లతో మాట్లాడిన ఎస్పీ, వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కొంతమంది డ్రైవర్లు రోడ్లపై ఆటోలు నిలిపి ట్రాఫిక్‌కు అంతరాయం కలిగిస్తున్నారని, ఇలాంటి ఘటనలు భరించబోమని హెచ్చరించారు.
ట్రాఫిక్ పోలీస్ సిబ్బందికి సమర్థవంతంగా, నిజాయితీగా విధులు నిర్వర్తించి ప్రజల్లో నమ్మకం పెంచాలని ఎస్పీ సూచించారు. ట్రాఫిక్ డైవర్షన్లను కఠినంగా అమలు చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం చేయాలని ఆదేశించారు. విధుల్లో ఉన్నప్పుడు రేడియం జాకెట్లు ధరించడం, బ్యాటన్ లైట్లు వాడడం తప్పనిసరి అని స్పష్టం చేశారు. ఈస్ట్%-%వెస్ట్ ట్రాఫిక్ పోలీస్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.
వర్షాకాలంలో ట్రాఫిక్ సిబ్బందికి ఆటంకం కలగకుండా రెయిన్‌కోట్లు అందజేశారు. శంకర్ విలాస్ రైల్వే బ్రిడ్జి నిర్మాణం కారణంగా నగరంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా పలు మళ్లింపులు చేపట్టామని, వాహనదారులు నిబంధనలు పాటించి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఈస్ట్ ట్రాఫిక్ సీఐ అశోక్‌కుమార్, ఎస్సైలు రవీంద్రబాబు, శ్రీహరి, సాంబశివరావు నాయక్, నరేంద్ర, ఆర్ఎస్ఐ మదన్, ట్రాఫిక్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

Edited, Printed and Published by D.Ajay at Express Printers and Publishers D.No. 3-28-1, Brundavan Gardens, Guntur (A.P)-522006. RNI No. 52813/1993.
Administration Office : 126-352, Between 4th & 5th lanes , Kodandarama Nagar, Gorlavaripalem Donka, Gorantla, Guntur (AP)-522034. Ph 8106539118, 7416812467